నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం నవంబర్ 21, 2024
www.navatelangana.com



## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

నవతెలంగాణ-నర్సంపేట

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) మండల మహాసభ మండల కమిటీ సభ్యులు బి.మలాహల్‌రావు, బుర్రి ఆంజనేయులు, కత్తి కట్టయ్య, ఎస్‌కే.అన్వర్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల నడుమ మతకలహాలు సృష్టించి విద్వేషాలు సృష్టిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిపోయి కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న వారిపై దేశ ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ జైలుకు పంపించి దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకరాగా పోరాటాల ఫలితంగా మోడీ వెనక్కి తీసుకొని అప్రకటితంగా అమలు చేస్తున్నాడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏఒక్కటి అమలు చేయలేదని దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. మోడీ విధానాలను వ్యతిరికించడానికి బలమైన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. మరో వైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయలేదన్నారు. రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అనేక మంది రైతులకు రుణ మాఫీ చేయాల్సి ఉందన్నారు. రైతు భరోసా రెండు సీజన్‌లలో ఇవ్వకుండా జాప్యం చేయడం సరైంది కాదన్నారు. హామీల అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీఐ(ఎం) చేపట్టబోయే పోరాటాలలో పెద్ద సంఖ్యలో పాలుపంచుకోవాలని సూచించారు. భవిష్యత్ పోరాటాలకు మహాసభలు మార్గంగా నిలుస్తుందని తెలిపారు. ఈసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మండల నాయకులు కె.శ్రీనివాస రెడ్డి, రాజులపాటి సూరయ్య, కమటం వెంకటేశ్వర్లు, జినుకల చంద్రమౌళి, రుద్రారపు లక్ష్మీ, కొలువుల శివ, పెండ్యాల సారయ్య, బషిక మొగిళి, మాంకలి శ్రీనివాస్, మూడు సూఖ్య, వంగల వనచారి తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లి సొసైటీలో వీడిన అవిశ్వాసం..!





నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని చౌటపల్లి పీఏసీఎస్‌లో పదిమంది డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం బుధవారం వీడిందని డీసీవో పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ ఎం.నీరజ తెలిపారు. చౌటపల్లి పీఏసీఎస్‌లో బుధవారం అవిశ్వాస తీర్మానంపై సమావేశం ఏర్పాటు చేశారు. పదిమంది డైరెక్టర్‌లు గత నెల 28న అవిశ్వాస తీర్మానానికి, సొసైటీలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను 7గురు డైరెక్టర్లు మాత్రమే హాజరయ్యారు. అందులో భాగంగా మట్టపల్లి భుజంగరావు, మామిండ్ల అశోక్, తుమ్మాటి శ్రీనివాస రావు, వల్లం దాసు రంగయ్య, అసావత్ చాంప్లా, దామెర లక్ష్మీ, గంధం శ్రీలతలు మాత్రమే హాజరయ్యారని చెప్పారు. ఈఅవిశ్వాస తీర్మానంలో 2/3కు 9 మంది హాజరు కావలసి ఉందని తెలిపారు. ఏదైనా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఏడుగురు కోరం సరిపోతుందని, ఇందుకు గాను అవిశ్వాస తీర్మానానికి 9 మంది కావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడారు. అవినీతి అక్రమాలపై ఎంక్వయిరీ నిర్వహిస్తున్నట్లు, అందులో ఏమైనా అక్రమాలు చేసినట్లు తేలితే అట్టి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు చెప్పారు. అవిశ్వాసం విడిపోయినందున గత చైర్మన్, వైస్‌చైర్మన్‌లు యధావిధిగా పదవీలో కొనసాగుతారని చెప్పారు. వీరు 2025 ఫిబ్రవరి 14తో పదవీకాలం ముగుస్తుందని డీసీవో చెప్పారు.

### అక్రమాలపై చర్యలు ఏవి..?

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి పీఏసీఎస్‌లో ఇటీవల జరిగిన భారీ అక్రమాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చైర్మన్ గొర్రె దేవేందర్, వైస్ చైర్మన్ మధుసూదనరావులు రైతుల దగ్గర నుండి పంట రుణాల కోసం డబ్బులు వసూలు చేశారని, పీఏసీఎస్ భవనం, ప్రహరీ గోడ, గోదాముల నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగాయని, అంతేకాక గత కమిటీ పరిపాలనా కాలంలో సొసైటీకి సంబంధించి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లను సైతం విడిపించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై పది మంది డైరెక్టర్లు బహిరంగంగానే అవిశ్వాస తీర్మానం కోరుతూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాని కొంతమంది డైరెక్టర్లు మంగళవారం నాటికి వారు ఎర చూపిన డబ్బులకు అమ్ముడు పోయారని బహిరంగంగానే రైతుల ద్వారా పలు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సొసైటీలో జరిగిన అక్రమాలపై తగు విచారణ చర్యలు చేపట్టి వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు, స్థానికులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ




నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో విగ్నేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. రైతులందరు సన్న వడ్లకు ప్రభుత్వం అందించే బోనస్ వినియోగించు కోవాలని, అందరు భవిష్యత్‌లో ఎక్కువ సన్న వడ్లు పండించాలని కోరారు. గ్రేడ్-ఏ కి ధర రూ.2320, సాధారణ గ్రేడ్‌కు ధర రూ .2300 ప్రభుత్వం చెల్లిస్తుందని, సన్నాలకు అదనపు బోనస్ రూ.500 పొందాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, వ్యవసాయ అధికారి నాగరాజు, ఏపీఎం శ్రీనివాస్, ఏఈవో నవీన్, సీసీ శారదా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. బుధవారం వైద్యాధికారి సరోజతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల, కోనాపురం ఉప కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చంటి పిల్లల ఆరోగ్యంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు వేయాలన్నారు. చలి కాలంలో చిన్నపిల్లలకు న్యుమోనియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలికాలంలో పిల్లలకు వేడి వేడి ఆహార పదార్థాలు, కాచి వడపోసిన తాగునీరు ఇవ్వాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో భద్రయ్య, హెచ్ఈఓ విద్యాసాగర్‌రెడ్డి, పీసీసీఎం రవీందర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలా ఆక్రమణ స్థలాన్ని సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని ద్వారకపేట బైపాస్ రోడ్డులో నాలా స్థలాన్ని ఆర్డీవో ఉమారాణి సందర్శించారు. ఈ నెల 19న 'యధేచ్ఛగా నాలా ఆక్రమణ' అనే కథనంపై నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితం కాగా ఆర్డీవో స్పందించి బుధవారం తహసిల్దార్ రాజేష్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ ఏఈ, సర్వేయర్‌లతో కలిసి నాలా ప్రదేశాన్ని సందర్శించారు. ఆక్రమణపై ఫిర్యాదుదారులు, నిర్మాణం చేస్తున్న వారిని అడిగి తెల్సుకున్నారు. ద్వారకపేట ప్రాంతవాసులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకొని శ్మశానవాటిక దారి ఏర్పాటు చేయాలని కోరారు. ఇరువురి నుంచి తగు సమాచారం తెల్సుకున్న తదుపరి తగు రికార్డులతో కార్యాలయానికి రావాలని ఆదేశించారు. నాలా ఆక్రమించి నిర్మాణం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రయోజనాలను, సంబంధిత వ్యక్తుల వద్ద రికార్డుల ఆధారంగా విచారణ చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి వార్నింగ్..

### ఆకట్టుకున్న సీఎం రేవంత్ ప్రసంగం..! కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్‌రెడ్డి గట్టి వార్నింగ్ ఇచ్చారు. హన్మకొండలో ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో జరిగిన విజయోత్సవ సభ సాక్షిగా బీఆర్ఎస్ నేత, మాజీ సీఎం కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేస్తామంటూనే విమర్శలు ఎక్కుపెట్టారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన కాళోజీ పేరిట నిర్మిస్తున్న కళాక్షేత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదని కేసీఆర్‌ను ప్రశ్నించారు. పది నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలు తెలుసుకున్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. పది నెలల్లో ప్రజలు కోల్పోయిందేమి లేదని, కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం నలుగురి ఉద్యోగాలు పోయాయని సెటైర్ వేశారు. ఆద్యాంతం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ఘాటైన విమర్శలు, సెటైర్‌లతో రక్తి కట్టించింది. దీంతో సీఎం ప్రసంగానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందిస్తూ కేకలు వేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సభలో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. 'మూడు రంగుల జెండాపట్టి సింగమోలే నడిచినాడు..' అంటూ పాట వస్తుండగా రేవంత్‌రెడ్డి సభలోకి ప్రవేశించడంతో మహిళలు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి అభివాదం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి ఒకవైపు అధికారయంత్రాంగం, మరోవైపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమించాయి. పార్టీ నాయకత్వం అంచనాలకు అనుగుణంగా భారీగా ప్రజలు తరలి వచ్చారు.

### సెటైర్ల హోరు...

సీఎం రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఆయన కుమారుడు, అల్లుడు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును, బిజెపికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఘాటైన పదజాలంతో విమర్శలు గుప్పించారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గణాంకాలతో సహా చెబుతూనే కుట్రలు చేస్తే ఊచలు లెక్కించాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ప్రతిపక్ష నాయకుడు ఎలా ఉండాలో రాహుల్ గాంధీని చూసి నేర్చుకోవాలని కేసీఆర్‌కు హితవు పలికారు. మూడు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తూ ప్రజల మధ్యనే ఉంటున్నాడన్నారు. కేసీఆర్ మాత్రం అధికారంలో వుంటే ప్రజల్లో వుంటరు.. అధికారం పోతే ఫామ్ హౌజ్‌లో పంటడని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించకుండా ఫామ్‌హౌజ్‌లో పండి కొడుకు, అల్లుడిని దేవుడికిచ్చిన కొల్లాగల్ల రోడ్డుపైకి పంపిండని, వాళ్ల నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారన్నారు. మీరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని, మేం ఏం చేసినమో, మీరు ఏం చేయలేదో అసెంబ్లీకి రండి తేల్చుదాం..' అంటూ కౌంటరిచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును రాక్షసుడితో పోల్చారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన మోదీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గులాంగిరి చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ వ్యతిరేకి మోదీకి కాదు నువ్వు గులాంగిరి చేయాల్సింది.. నీ నియోజకవర్గమైన సికింద్రాబాద్‌కు, తెలంగాణ రాష్ట్రానికి గులాంగిరి చేయాలన్నారు. కిషన్‌రెడ్డి మోదీకి గులాంగిరి చేస్తే ఇక్కడుండాల్సినవసరం లేదు.. గుజరాత్‌కు పోయి వుండాలన్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావులను బిల్లా, రంగాలుగా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు.

### సభ సక్సెస్.. పార్టీలో జోష్..

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మొదటి విజయోత్సవ సభ సక్సెస్ కావడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద ఎత్తున వరాల జల్లును కురిపించడంతో ప్రజల్లోనూ సంతోషం వ్యక్తమవుతుంది. ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలుకు నోచుకోని పనులు ప్రారంభమైతే బాగుంటుందని వరంగల్ వాసులు అభిప్రాయపడ్డారు. మామునూరు ఏయిర్‌పోర్ట్, భూగర్భ డ్రైనేజీలకు భారీగా నిధులను కేటాయించడంతో వరంగల్ వాసుల్లోనూ హర్షం వ్యక్తమవుతుంది. కాళోజీ కళాక్షేత్రాన్ని ఎట్టకేలకు ప్రారంభించడం కూడా వరంగల్ వాసులకు ఊరటనిచ్చింది.

### కాంగ్రెస్‌లో సయోధ్యపై ఫోకస్..

ప్రభుత్వపరంగా అన్నీ బాగానే వున్నా, కాంగ్రెస్ పార్టీలో నేటికీ అంతర్గత కుమ్ములాటలుండడం పార్టీ పురోగతికి ఇబ్బందికరంగా మారింది. ఏదేమైనా కీలక నేతల మధ్య సమన్వయం సాధించాల్సిన అవసరముంది. ఈ విషయమై టీపీసీసీ దృష్టిసారించని పక్షంలో రానున్న కాలంలో పార్టీకి పలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం లేకపోలేదు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రవర్తనతో నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, పార్టీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సీఎం బహిరంగసభకు సైతం ఎమ్మెల్యే డుమ్మా కొట్టడం ఏమిటి ? అని ప్రశ్నిస్తున్నారు. మంత్రి కొండా సురేఖకు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం సాధించడం అవసరం. ఈవిషయంలో టీపీసీసీ వెంటనే దృష్టి సారించి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వున్న నేతల విభేధాలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా వుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.



# టెక్స్‌టైల్ పార్క్ కేంద్ర ప్రభుత్వ పథకం..



### బీఆర్ఎస్ డబ్బా కొట్టడం అనవసరం. ఆరు సంవత్సరాలు ఏం చేశారు..? విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-సంగెం

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను మేమే స్థాపించాం.. అభివృద్ధి చేశామని డబ్బా కొట్టుకోవడం బీఆర్ఎస్ నాయకులకు తగదని, అది కేంద్ర ప్రభుత్వ పథకమని మీరు అధికారంలో ఉండి భూనిర్వాసితులకు ఆరు సంవత్సరాల కాలంలో ఏం చేశారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మేము అమలు చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడిన తీరు ప్రజలను తప్పు దారి పట్టించేలా ఉందని, ఒక ప్రణాళిక ప్రకారం విమర్శలు చేస్తున్నారన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే టెక్స్ టైల్ పార్క్‌ను సందర్శించి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. భూ నిర్వాసితుల కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి టెక్స్ టైల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నామని, ఆరోగ్య కేంద్రం మంజూరి చేయడమే కాకుండా, ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైనదని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి 863 ఇందిరమ్మ ఇండ్లను రూ.43.51 కోట్లతో మంజూరు చేశామని, కూడా లే అవుట్స్ కి రూ.2.17 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో వాటర్ లాగింగ్ అవుతుంది, అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి వెంటనే నాలా అభివృద్ధికి రూ.160.92కోట్లు ఒకేసారి మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులను ఒప్పించి మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు క్లియరెన్స్‌లకు కృషి చేయడం జరిగిందన్నారు. ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల పరిశ్రమలు వస్తాయని, దాని చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందని, గ్రామాలలోని నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో చోల్లేటి మాధవరెడ్డి, కొండేటి కొమురారెడ్డి, జనగాం రమేష్, హరిబాబు, కిషోర్, సంధ్యారాణి, ఆగపాటి రాజు, అచ్చ నాగరాజు మెట్టుపల్లి రమేష్ ఇండ్ల రవికుమార్, నరసింహనాయక్, తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ బ్యాంకులో చోరీపై కొనసాగుతున్న విచారణ

### సినీ ఫక్కీలో దొంగతనం చేసిన దుండగులు
### మూడు లాకర్లలో ఒక్క లాకర్ లోనే బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు
### బ్యాంకుకు కనీస భద్రత కరువు
### ఆందోళన వ్యక్తం చేస్తున్న బంగారం తాకట్టుపెట్టిన వ్యక్తులు

నవతెలంగాణ-రాయపర్తి



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ చోరీ జరిగింది. విశ్వసనీయ సమాచార మేరకు గ్రామ శివారులో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు భవనం కిటికీని దుండగులు ధ్వంసం చేసి గ్యాస్ సిలిండర్, ఆక్సిజన్ సిలిండర్‌తో లోపలికి చొరబడ్డారు. బ్యాంకులో ఉన్న అలారం మోగకుండా వైర్లు కట్ చేశారు. బ్యాంకులో మూడు లాకర్లు ఉండగా ఒక లాకర్ ను కట్టర్ సహాయంతో లాకర్‌ను కట్ చేశారు. లోపలికి చొరబడి 497 మంది వినియోగదారుల బంగారం ప్యాకెట్లను చోరీ చేసినట్లు తెలుస్తోంది. దుండగులు వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్, ఆక్సిజన్ సిలిండర్ కట్టర్ ను బ్యాంకు లోనే వదిలి వెళ్లారు. మొత్తం 19 కేజీల తాకట్టు బంగారాన్ని దుండగులు దొంగిలించినట్లు బ్యాంకు అధికారులు తెలుపుతున్నారు. గత 2021 సంవత్సరంలో ఇదే తరహాలో దొంగతనం జరిగినప్పటికీ బంగారం డబ్బులు పోలేదు. మంగళవారం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ నేతృత్వంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో డీసీపీలు రాజా మహేంద్రనాయక్, షేక్ సలీమా, రవీందర్, క్రైమ్ ఏసీపీ బోజ రాజు, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, రాజులు పాల్గొన్నారు.

### దుండగులను పట్టుకుంటాం : సీపీ అంబర్ కిషోర్ ఝూ

రాయపర్తి మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో దొంగలు చొరబడ్డారు. గ్యాస్ కట్టర్ సహాయంతో లాకర్ ఓపెన్ చేసి 19 కేజీల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. క్లూస్‌టీం, క్రైమ్ బ్రాంచ్, స్థానిక పోలీసులతో క్షేత్రస్థాయిలో విచారణ చేయబడుతున్నాం. తప్పనిసరిగా దుండగులను పట్టుకుంటామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో సాయంత్రం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విజయాలు వివరించేందుకే కళాయాత్ర

### కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈకార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఒక్కో కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ఆ ప్రకారమే ప్రదర్శనల ప్రణాళిక రూపొందించామని, ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు. ఈనెల 28వ తేదీన, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సాంస్కృ తిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు, ఆలేఖ్య కళా బృందాలచే జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్య పరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలని, ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికా రులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఆర్‌వో ఆయుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను క్రమపద్ధతిలో చెల్లించాలి

### జీడబ్ల్యూఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంట్రాక్టర్లకు విడుదల చేసిన పెండింగ్ బిల్లులను క్రమ పద్ధతిలో చెల్లించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు బుధవారం వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రు రమేష్, గొలుసుల సంపత్‌లు మాట్లాడారు. నగర అభివృద్ధిలో తాము భాగస్వామ్యం కావాలనే ఆలోచనతో అప్పులు తెచ్చి పనులు చేశామని, తమ ఇబ్బందులను గమనించి రూ.187 కోట్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, సీతక్క ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, మేయర్, మున్సిపల్ కమిషనర్ అధికారులకుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం విడుదల చేసిన పెండింగ్ నిధులను చిన్న పెద్ద కాంట్రాక్టర్లు అనే తేడా లేకుండా, ఎలాంటి ఫైరవీలకు తావివ్వకుండా అందరికీ చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు అప్పల శ్రీనివాస్, సంతోష్‌నాయక్, గంజికోట రాజు, మాధవ శంకర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మురికివాడల్లో మౌళిక వసతులు కల్పించాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని స్లమ్ ఏరియాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సీపీఐ మండల కార్యదర్శి గుండె బద్రి అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరానికి రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల నిధులు కేటాయించామని చెప్పడం హర్షనీయమని, ఇప్పటికైనా నగరంలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా నగర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అండర్ డ్రైనేజీతో సహా ఆగిపోయిన పౌరలు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి నాయకులు రమేష్, భాష్మియా, ప్రసాద్, చంద్రకళ, రమేష్, రవీందర్, లక్ష్మణ్, మునీశ్వర్, చెన్నకేశవులు, రహేళ, శరత్ పాల్గొన్నారు.



మహారాజశ్రీ కర్నూలు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
M.V.O.P.No 177 of 2023
G. హేమలత
...అర్జిదారు రాలు
మరియు
శ్రావణ సౌమ్య ఈడిగ వగైరా
...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు నోటీసులు
శ్రీనివాస నాయక్ మూడ్ S/o. సామ్యుల్ నాయక్ Driver,H.No.12/33 రంగారావు పల్లి (v) opp L.F.H స్కూల్ ఎదురుగా, ములుగు (M) వరంగల్ జిల్లా,తెలంగాణ రాష్ట్రం
పై నెంబర్ M.V.O.P.లో అర్జిదారు యొక్క వాహనమునకు A.P.39 MV.4851, 3-01-2023 తేదిన రోడ్డు ప్రమాదములో జరిగిన నష్టపరిహారమునకు గాను రూ॥ 1,50,000.00 మరియు ప్రమాదము జరిగిన తేది నుండి 18%P.A ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతు అర్జిదారు అర్జిదాఖలు చేసినది.ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 17-12-2024 తేదిన పగలు 10.30 గం॥కు పై కోర్టులో హాజరై తెలుపు కొనవలయును.లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
కోర్టు వారి ఉత్తర్వు మేరకు
S.V. కృష్ణారెడ్డి
D. జనార్దన్
అర్జిదారురాలు పరం అడ్వకేట్లు
కర్నూలు

IN THE COURT OF II ADDL. DISTRICT JUDGE WARANGAL AT HANUMAKONDA.
A.S.NO.174 OF 2022
Between:-
Chawvan Gyanprakash (Died) & others ...Appellants
And
Susheela Bai & others ... Respondents
Resp No.16 : Pinki @ Priyanka, D/o. Ranapratap, aged 25 years, R/o. H.No.12-3-128,Yellam Bazar,Warangal.
Resp: No.17: Pooja D/o Ranapratap aged 23 years R/o H.No.12-3-128 Yellam Bazar Warangal.
NOTICE TO RESPONDENT NO.16 & 17
The above named appellants have filed the above appeal aggrieved by the judgment and decree passed in O.S.No.172/1989 on the file of Hon'ble I Addl. Senior Civil Judge Warangal against you and others and you addressee are respondent No.16 and 17 in the above appeal and same is posted to 13-12-2024 for your appearance. You are hereby summoned to appear on 13-12-2024 at 10.30 am before the Hon'ble Court either in person or through advocate failing which matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE COURT //
BHAGWANDAS MANDHANI
ADVOCATES, WARANGAL.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీకి మోక్షం ఎప్పుడు ?

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్, తిరుపతి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



ఇప్పటికి రెండు పడకల గదులు పూర్తయి ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్,కార్యదర్శి డి.తిరుపతి ప్రశ్నించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో ఉన్న ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన కాళోజి కళాక్షేత్రంకు కనుచూపు దూరంలో ఉన్న రెండుపడకల ఇండ్ల ప్రారంభం అసలు ప్రస్తావనే లేదని, గతంలో అక్కడ ఉన్న లబ్దిదారులు నిరాహార దీక్ష చేస్తుంటే త్వరలో ప్రారంభం ఇస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే నాయిని ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని అన్నారు. ఇప్పటికైనా హనుమకొండలో అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్, న్యూశాయంపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, రాజు, కుమార్, నవీన్ మహేష్‌లు పాల్గొన్నారు.

## మహిళలు పాల దిగుబడిని పెంచాలి

- మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**నవతెలంగాణ-భీమదేవరపల్లి**



ముల్కనూర్ మహిళా సహకార డైరీ సభ్యులు పాల దిగుబడిని పెంచాలని మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు మండలంలోని ముల్కనూర్ గ్రామంలో రెండు పాలసంఘాల నూతన భవనాలను ఆయన బుధవారం ప్రారంభించారు. అధిక పాలను ఇచ్చే పశువులను ఎన్నుకొని పెంచుకోవాలని సూచించారు. అనంతరం నూతన భవనాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు మహిళా డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు .

## పేదల ఆసుపత్రి ఎంజీఎంపై దృష్టిసారించాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

పేదల హాస్పిటల్ ఎంజీఎంపై జిల్లా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం దృష్టిపెట్టి సమస్యలను పరిష్కరించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు విజ్ఞప్తి చేసినారు. బుధవారం హనుమకొండ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎంజీఎం హాస్పిటల్ లో నెలకొన్న పరిస్థితుల వలన పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందటం లేదని, ఎంజీఎం పాలనా వ్యవస్థలో నెలకొన్న సహాయ నిరాకరణ వలన సూపరిండెంట్ మురళి రాజీనామా చేయడం ఎంజీఎం హాస్పిటల్‌లో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఎంజీఎంను గాడినపెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎర్ర బొజ్జు రమేష్, నరేందర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**నవతెలంగాణ-హసన్‌పర్తి**



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్, ఐక్యుఏసి కోఆర్డినేటర్, జంతుశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి.శమిత జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక పరదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా శమిత మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం, వికాసం కలుగుతుందని, విద్యార్థుల ఆలోచనలో మార్పు, జ్ఞాన సముపర్జన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ కె.ఇంద్రసేనా రెడ్డి, నిరంజన్, అరుణ్‌కుమార్, సుమలత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మధుబాబు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



విజయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూల్, హనుమకొండ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.మాధుబాబుకు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నాట్యంలో పీహెచ్‌డీ చేసి, 30 ఏళ్లుగా కూచిపూడి నాట్యరంగంలో విశేష సేవలందిస్తున్న మాధుబాబు, ఎంతోమంది విద్యార్థులకు నాట్య శిక్షణ ఇస్తున్నారు. మాస్టర్స్ చేశారు. ఇప్పటికీ ఎందరో యువకులకు నాట్యం, సంగీతాలను నేర్పుతున్నారు. తెలుగు సాహితీ సంస్కృతి సేవాట్రస్ట్ వారు ఎం.మాధుబాబును గౌరవ డాక్టరేట్‌తో సత్కరించగా పలువురు అభినందనలు తెలియజేశారు.

## బ్యాంకు లాకర్లు, సీసీ కెమెరాల పనితీరు పటిష్టంగా ఉండాలి : సీఐ

**నవతెలంగాణ-ఆత్మకూరు**



మండలంలోని ఆయా బ్యాంకుల్లో సీసీ కెమెరాలు లాకర్లు నిర్వహణ పటిష్టంగా ఉండాలని సిఐ ఆర్ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలకేంద్రం లోని ఎస్‌బీఐలో సినీఫక్కిలో జరిగిన భారీచోరీ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కెనరా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, డిసిసిబి బ్యాంక్‌లను స్థానిక సిఐ ఆర్.సంతోష్ కుమార్ సందర్శించి ఆయా బ్యాంకుల్లోని లాకర్లను వాటి పనితీరును వాటి దఢత్వాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంకుల్లో సీసీ కెమెరాల పనితీరు పటిష్టంగా ఉండాలని, బ్యాంకు లావాదేవీ సమయంలో అనుమానంగా కొత్త వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.


**GENERAL PUBLIC NOTICE**

All the **public in general** are hereby inform that, the **Thakkallapally Praneeth, S/o. Ram Mohan Rao,** is entered into a "Sale Agreement" with his Vendor namely **Pallepati Vipin,** S/o. Jithender Rao, for the below mentioned property i.e., Open Plot with R.C.C. Shed bearing H.No.13-3-1380, with the link documents vide Doc.No.6175/2012, 4813/2012, & 11253/2012 & Rectification Deed vide Doc.No. 23636/2023. The said property was purchased by his vendor from Kota Ramesh Reddy, S/o. Laxma Reddy, through G.P.A Holder Smt. Kole Sabitha, W/o. Rajeshwar Rao.

If any person or person having any interests, rights or objections may contact the **Thakkallapally Praneeth**, S/o. Ram Mohan Rao, R/o. H.No.2-6-1476, Srinivasa Colony, Hanumakonda City & District, Telangana State, **within 7 days otherwise, it will treated as no one has objection and it will be treated as his vendor has clear title and absolute possession,** the Schedule Property as follows:-

**SUIT SCHEDULE PROPERTY**

All that the A.C.C. House with Open Place bearing GWMC H.No.**31-3-1380,** admeasuring to **807.88 Sq. Yards,** or 675.49 Sq. Meters, out of 1225.67 Sq. Yards, covered in **Sy.No.18** and bifurcated No.18/అ, Situated at Waddepally Revenue Village, Hanmakonda Mandal, Hanumakonda District, which is within the limits og Greater Warangal Municipal Corporation and within the following boundaries as follows:-

**East** : Land of T.Mounika & Others
**West** : Part of H.No.31-3-1380 belongs to P.Vipin;
**North** : 30'-00" wide road;
**South** : Police Colony;

**(As per the request of my client, the said Public notice published)**
**N. CHANDRASHEKAR**
**Advocate**
**Cell No.9849628533**



**IN THE COURT OF THE CHAIRMAN, MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT WARANGAL**
**M.V.O.P.NO. 246 OF 2023**

Between:
Musham Badri Prasad
...Petitioners
And
1. R.Raju
2. Pallapu Sharada
3. ICICI Lombard General Insurance Co., Ltd., Rep.by its Branch Manager, Green Square Plaza, Hanumakonda

**COURT NOTICE**

To
Respondents
R1-R.Raju, S/o Sammaiah, aged Major, Occ: Driver of Crime Vehicle, R/o. Brahmanawada, Hanumakonda.

Please take summons that the above M.V.O.P.No.246/2023 is posted to 06-12-2024 for your appearance, you are hereby summoned to appear before the above Hon'ble Court on 06-12-2024 by 10:30 a.m., in person or through advocate to answer the claim failing which the matter will be heard and decided in your absence.

**( Order of the Hon'ble Court )**
**D. ACHYUTH KUMAR,**
**PILLI KARTHIK,**
**D. SURESH,**
**Advocates - Hanumakonda**
**Cell No. 9908189509**


## అబద్దాలతో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన సీఎం

**నవతెలంగాణ-నయీంనగర్**



అబద్దాలతో మోసపూరిత మాటలతో అధికారం వచ్చాక కూడా నీ ప్రవర్తన మార్చుకోకపోడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హనుమకొండ లోని తన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డి చేసినవ్యాఖ్యలపై ఘాటుగా స్పం దించారు. తెలంగాణలో కేసిఆర్ మొక్క మొలవనివ్వ అంటున్నావు నువ్వు తెలంగాణలో గంజాయి మొక్కవు నిన్ను పీకి అవతల పారేస్తం. నీ స్వంత పార్టీ ఎమ్మెల్యే లు మంత్రులే నిన్ను పట్టించుకుంట లేరు, నిన్ను ఢిల్లీకి రానిస్తలేరు, 30 సార్లు ఢిల్లీకి పోయినా నీకు సోనియా, రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇస్తలేరు, మాకు తెలవదనుకున్నావా ? నువ్వు మంత్రివర్గ విస్తరణ చేయలేని ఒక అసమర్థుడివి, నిన్ను స్వంత పార్టీ నేతలే పట్టించుకొనే పరిస్థితి లేదు, నీకు ఒక్కసారి గెలిచిన చోట మరోసారి గెలిచిన చరిత్ర లేదు, నీ మాటలు నమ్మి ఓటేసిన ప్రతి ఒక్కరినీ మోసం చేశావన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటనర్సింహారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండకు ఊర్తి చెల్లించాలన్నారు.

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఆర్టీసీలో కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ హన్మకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో బుధవారం రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. కార్మికులపై నిర్బంధాన్ని ఆపాలని ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపుసంఘం ఎన్నికలు నిర్వహించాలని, కార్మికులపై వేధింపులను ఆపాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ఆర్టీసీకార్మిక ఉద్యమంపై కార్మికుల నుండి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడపడం కోసమే 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై కేసీఆర్ ప్రభుత్వం ఆంక్షలు విధించిందని ఆ ఆంక్షలు తక్షణమే ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని సామాజిక భద్రతా పథకాలు అయినా పిఎఫ్ ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని ప్రజలకు అవసరమైన మేరకు బస్సుల సంఖ్యలను పెంచాలని రమేష్ కోరారు. కార్మికసంఘాల ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్ష కాదు దశాబ్దాలపాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కుఅని ఈ ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు, ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనదని ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉందన్నారు.

ఆర్టీసీలో విధించిన ఆంక్షలు ఆసరాగా చేసుకుని అధికారులు డిపో మేనేజర్ లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనిగంటలు పని వేళలు పనిభారాలు కార్మికులపై విపరీతంగా పెంచాలని వారంలో ఆరు రోజులపాటు సింగిల్ కు డ్యూటీలు చేస్తున్నారు అని సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్ డబల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాకుండా డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ విధులు నిర్వర్తించాలని ఒత్తిడి చేస్తున్నారని ఇందులో మహిళా కార్మికులకు కూడా మినహాయింపులేకుండా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారని ఇది సరైనది కాదని రమేష్ అన్నారు. కార్మికులపై వేధింపులు ఆపకపోతే రాబోవు కాలంలో ఐక్యంగా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి మెట్టు రవి పుల్లా అశోక్ సిఐటియు నాయకులు బి సంపత్, వై శ్రీనివాస్ ఆర్ రమణ యాకోబు బొల్లారం సంపత్ చిరంజీవి మల్లయ్య వెంకట్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కల ఎదుగుదలకు ఎరువులు ముఖ్యం



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మానవుల ఎదుగుదలకు పోషకాలు ఎంత అవసరమో,మొక్కల ఎదుగుదలకు ఎరువులు అంతే ముఖ్యమని ఎస్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. అర్చన రెడ్డి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం అనంతసాగర్ లోని ఎస్సార్ యూనివర్శిటీలో స్కూల్ ఆఫ్అగ్రికల్చర్ డీన్ డాక్టర్ జి.భూపాల్‌రాజ్ నేతృత్వంలో వ్యవసాయ విద్యార్థులకు ఎరువులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ది ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సథరన్ రీజియన్, చెన్నై, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఎస్సార్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రారంభిస్తూ ఎస్సార్ యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆర్.అర్చనరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అధిక జనాభా గల దేశంగా అవతరించిందని, అందరికి తగిన పోషక ఆహారాన్ని అందిస్తూ జాతీయ ఆహార భద్రతను సాధించాలని అన్నారు. ఎరువుల తయారీ, వినియోగంలో ఇండియా ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమ ముఖ్యరూపకర్త, డీన్ డాక్టర్ జి.భూపాల్ రాజ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునికకృషి పద్ధతులు, ఆర్గానిక్ ఎరువులు, పర్యావరణ స్నేహపూర్వక కషి పద్ధతుల వినియోగం, పరిశ్రమ నిపుణులతో జాలతత, వ్యవసాయ విద్యార్థులకు నెట్‌వర్కింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు.

ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ కంపెనీల నుండి వచ్చిన వ్యవసాయ నిపుణులు, పారిశ్రామిక నిపుణులు, సీనియర్ అధికారులు జె సాజన్ కుమార్, వినోద్ ఉల్చి (కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్), సురేష్ కుమార్ (ఆర్‌సిఎఫ్‌లి), ఎస్.వెంకటేసన్ (ఎఫ్ఎఐ),ఎం.శ్రీనివాస్ రవి (స్పిక్ ), హేమంత్ కుమార్ (ఎంసీఎఫ్ ), జె.అక్షయ్‌రెడ్డి (ఇఫ్కో),ఎం.నిఖిల్ (ఐపీఎల్),కే.జలకోటె (ఎంఎఫ్ ఎల్ ), బి.శివేంద్ర కుమార్ (ఫాక్ట్ లి) తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ జిల్లా కేంద్రంలో విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన సెమినార్‌లో రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువస్తామని విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని కలబొల్లి మాటలు చెబుతూ విద్యరంగాన్ని పూర్తిగా కాషాయీ కరణ, కార్పొరేటీకరణ చేసే విధంగా విధానాలను ముందుకు తీసుకొస్తుందన్నారు. అందుకని నేడు దేశవ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందని దీనివల్ల రాష్ట్రంలో, దేశంలో పేద బలుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలిసినా నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు.

కొన్ని రాష్ట్రాలు నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిం చినప్పటికీ బలవంతంగా రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని లేనిపక్షంలో విద్యార్థులను అందరినీ ఐక్యం చేసి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ టౌన్ సెక్రటరీ బాలగుని రాకేష్ నాయకులు మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలి : డీఎస్‌పీ

**నవతెలంగాణ-కమలాపూర్**



ప్రతి పేదవాడికి విద్యా వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమిని ఉచితంగా 5 అంశాలను ప్రజలకు ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ అన్నారు. బుధవారం తహసిల్దార్ సురేష్‌కు డిఎస్పీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమిని ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 6గ్యారంటీలతో బీసీ, ఎస్సీ,ఎస్టీ 90శాతం ప్రజల జీ వితాల్లో ఎలాంటి మార్పురాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, సోమిడినరేష్, మండల అధ్యక్షులు కుమ్మరి రాజు మహారాజ్, మండల ఉపాధ్యక్షులు ధర్మం, పోడేటి గట్టుమల్లు, మండల కార్యవర్గ సభ్యులు తిరుపతి, శ్రీరామ్ , ప్రశాంత్, అశోక్, శివాజీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

**నడికూడ :** మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కోడెపాక ప్రతాప్ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ కు ఉచిత విద్యా, వైద్యం,ఉపాధి, భూమి, ఇల్లు అనే ఈ 5 డిమాండ్‌లను ప్రజలకు అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నాకర్, మండల కమిటీ నాయకులు బుస్స తిరుపతి, మేకలప్రవీణ్, అభిలాష్, క్రాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి పక్కాఇండ్లను ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని ధర్మ సమాజపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి కోరారు. బుధవారం ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, మండల అధ్యక్షులు బాలాజీ రజినీకాంత్, మాదాసి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్తి లేసర్ పైల్స్ క్లినిక్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

'వరల్డ్ పైల్స్ డే' సందర్భంగా ముక్తి లేసర్ పైల్స్ క్లినిక్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఇందులో భాగంగా అవగాహన ర్యాలీ ముక్తి క్లినిక్ వారు బుధవారంవిజయ టాకీస్ రోడ్ నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. పైల్స్‌తో బాధపడేవారి కొరకు తెలంగాణ లోనే మొట్టమొదటి ప్రత్యేక హాస్పిటల్‌ను వరంగల్‌లో ప్రారంభించినట్లు డాక్టర్ కూరపాటి రమేష్ తెలిపారు. డాక్టర్ నరేష్‌కుమార్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఏంటి క్వాకరీ మెంబర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఇంకా పైల్స్‌తో బాధపడేవాళ్ళు నాటువైద్యాన్ని సంప్రదించడం జరుగుతుందని నాటు వైద్యంవల్ల సమస్యలు మరింత జటిలం అవడం బాధాకరమన్నారు. ఈ వ్యవస్థనుండి పేషట్స్ నీ కాపాడదానికి ఎస్.ఎం.సి తరుపున నకిలీ వైద్యులపై చర్యలు తీసుకుంటున్నాం అన్నట్లు ప్రజలు అప్రమతంగా ఉండాలని తెలిపారు. డాక్టర్ మన్మోహన్ రాజు ప్రెసిడెంట్ ఎలక్షన్ సీనియర్ ఐఎంఏ బాధ్యడు మాట్లాడుతూ వరల్డ్ పైల్స్ డే సందర్భంగా ముక్తి పాలిక్లినిక్ వారు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం అని




ఈ కార్యక్రమం లో చేపట్టిన ముక్తి హాస్పిటల్ బందాన్ని అభినందించారు. ఈ అవగాహణ ర్యాలీలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ నరేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ తాళ్ల రవి, డాక్టర్ మధు, ముక్తి పైల్స్ క్లినిక్ సిబ్బంది ఔట్‌రిచ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొరం తవ్వకాలను నిలిపివేయాలి

**నవతెలంగాణ-దామెర**



దామెర మండల కేంద్రంలోని సర్వేనెంబరు 393లో అక్రమంగా తీస్తున్న మొరం తవ్వకాలను నిలిపివేయాలని గ్రామ మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. మొరాన్నితవ్వి నేషనల్ హైవే నిర్మాణానికి వాడుచున్నామని ప్రజలను నమ్మించి ఇతరకార్యకలాపాలకు వాడుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు మొరం తరలించడానికి వ్యతిరేకిస్తున్నారని తవ్వకాలను ఆపలేనిచో గ్రామస్తులందరూ ఆందోళన చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. మొరం తీస్తున్న సందర్భంలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయని వాటిలో వర్షాకాలం నీరువచ్చి పశువులుపడి చనిపోయే అవకాశంఉందన్నారు. అధికారు లు వెంటనే స్పందించి తవ్వకాలను నిలిపివేయాలని అన్నారు.

## ముగసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కేంద్ర గ్రంథాలయం హనుమకొండ యందు నిర్వహించనైనది. ఈ ముగింపుసమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్‌కుమార్ విశిష్టఅతిథిగా ఆర్ట్స్,సైన్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బన్న ఐలయ్య విచ్చేసి ఈ నెల 14 నుండి 19 వరకు నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన వివిధ పాఠశాలల విద్యర్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం తదుపరి జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండలో సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.శశిజాదేవీ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి.రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగులు సంజీవయ్య, జగదీష్ చందర్ రెడ్డి, సూరయ్య,అంజయ్య, గ్రంథపాలకులు మలుసురు, పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, టైపిస్ట్ కుమారస్వామి, కొండయ్య, గ్రంథాలయ సిబ్బంది, సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్,మంజుల, వికలాంగుల సంఘం నాయకులు,ఉపాధ్యాయులు కవి రచయిత బిళ్ళ మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నవతెలంగాణ-శాయంపేట**



భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్న యువకుడుపని ముగించుకొని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు హాజరై ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి యువకుడు నక్క ప్రశాంత్ (25) మరణించిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ప్రశాంత్ భవననిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే హనుమకొండలో యూపీవీసీ కిటికీలు బిగించడానికి వెళ్లి పని ముగించుకొని, హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు హాజరై, గ్రామానికి చెందిన మగ్గం నరేష్ తో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. గూడెప్పాడ్ సమీపంలోని సెల్‌ఫోన్ టవర్ వద్దకు రాగానే ములుగు నుండి హనుమకొండ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం హెడ్‌లైట్ల వెలుతురు ప్రశాంత్ కళ్ళలో పడడంతో ఏమీ కనిపించక సడన్ బ్రేక్ వేయడంతో బైక్ అదుపు తప్పి రోడ్డు డివైడర్‌కు గుద్దుకుంది.

ఈ ఘటనలో ప్రశాంత్ తలకు తీవ్రగాయం కావడంతో, స్థానికులు గమనించి 108 వాహనంలో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ప్రశాంత్ మృతిచెందినట్లు నిర్ధారించారు. నరేష్ ఈ విషయాన్ని ప్రశాంత్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ప్రశాంత్ బంధువులు చేరుకున్నారు. ప్రశాంత్‌కు భార్య, కుమారుడు కలరు. ఈ ఘటనతో పత్తిపాకలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇందిరామహిళాశక్తి విజయోత్సవసభ విజయవంతం

- ప్రజలు, అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ఇందిరామహిళాశక్తి విజయోత్సవసభను జయప్రదం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య , నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డీసీసీ ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మంగళవారం జరిగిన సభతో ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్తరూపం దాల్చబోతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. సభ ప్రారంభానికి కొద్ది నిమిషాల క్రితం కూడా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు ప్రకటించారు. గతంలో నగర మేయర్ ఏ ఒక్క నియోజవర్గానికి తిరగనివ్వకుండా రూ.50 కోట్ల నిధులు ఉంటే రూ.200 కోట్లకు శంకుస్థాపనలు చేసిన ఘనత గత నేతలది. మీరు చేసిన పాపానికి ఇప్పుడు అప్పులు, వడ్డీలు కట్టడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇప్పటికి సిగ్గులేకుండా మీడియా సమావేశం పెట్టి మొరుగుతున్నాయని విమర్శించారు. ఏమి తెచ్చారని అడుగుతున్న మీకు నిన్నటి నిధుల జీఓ లను చదివే కనీస జ్ఞానం లేకపాయే.పల్ల నువ్వు చదువుకున్న జ్ఞానివో కదా నీకైనా అర్థమవడం లేదా ? కళ్లు, చెవులు మూసుకు పోయిన మూర్ఖులు నేడు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.మీ జీవితకాలంలో కూడా తీసుకురాలేనన్ని నిధులను నేడు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి అందించారన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ నిధులు,వరంగల్ నగరానికి అండర్ డ్రైనేజీ కోసం నిధులను కేటాయించారన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుచన రవళి,అనిల్ కుమార్ కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్ ,సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మామిండ్ల రాజు, నాయిని లక్ష్మా రెడ్డి, పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, రహీమున్నిసా బేగం,వీర మల్ల రంజిత్ రెడ్డి, కట్ట రఘుపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి కోసం గాలింపు చర్యలు

**నవతెలంగాణ-మహదేవపూర్**



పలిమేల మండలంలోని కామన్‌పల్లి ముకునూరు మధ్య కృష్ణాపురం అటవీ సమీపంలో సోమవారం రాత్రి ఒక వ్యక్తి కారులో వెళ్తుండగా పెద్దపులి రోడ్డు వచ్చిందని ఫోటో తీసి వైరల్ చేయడంతో దినపత్రిక వివిధ ఛానల్లో వార్తలు రావడంతో వరంగల్ సర్కిల్ సిసిఎఫ్ డాక్టర్ ప్రభాకర్ భూపాలపల్లి నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి పులి ఆసిఫ్ కోసం అడవి ప్రాంతంలో అనువణువునా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఇంతవరకు లభ్యం కాలేదని అటవీశాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ గొర్రెలకాపర్లు, పశువుల కాపరులు అడవిలో తిరగకూడదని, రైతులు కూడా రాత్రి వేళలో అడవి సమీపంలో ఉన్న పంటపొలాల వద్ద ఉండకూడదని సూచించారు. ఒకవేళ పులి కనబడితే ఉచ్చులు పెట్టి చంపకూడదని, ఫారెస్టు అధికారులు సమాచారామివ్వాలని కోరారు. ఈ గాలింపు చర్యలో మహదేవపూర్, పలిమెల, మాముత్తారం, మండలాల రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**నవతెలంగాణ- ఏటూరునాగారం (ఐటిడిఏ)**



డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అందరూ లీగల్ వ్యవహారాలపై అవగాహన కలిగి ఉండాలని అడ్వకేట్ వైద్యుల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఐక్యు ఏసి రాజనీతి శాస్త్ర విభాగాలపై ప్రిన్సిపాల్ రేణుక విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ వెంకటేశ్వర్లు పాల్గొని న్యాయ పరమైన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సంధానకర్త వెంకటయ్య జ్యోతి ఐక్యుఏసి నుండి ఫాతిమా రాజనీతి శాస్త్ర విభాగంలో రమేష్ జీవవేణి సంపత్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**

**అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన.**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ**

**నవతెలంగాణ-రేగొండ**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలోని చిన్నకోడెపాక, విజ్జయపల్లి, రాజక్కపల్లి, నిజాం పల్లి, కొత్తపల్లి (గోరి), సులానూర్, వెంకటేశ్వర్ల పల్లి, జగ్గయ్య పేట, రేగొండ, రంగయ్య పల్లి, రేపాక, రేపాకపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.



గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. గోరి కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 18మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.18లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం క్వింటా సన్నధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ సంపత్ రావు, జిల్లా నాయకులు పున్నం రవి, కొలెపాక సాంబయ్య, మటిక సంతోష్, పాతపల్లి సంతోష్, పట్టెం శంకర్, నాంసాని రాంబాబు, శ్రీరామ్‌రాజు, లక్కర్స్ మల్లయ్య, వీరబ్రహ్మం, శంకరయ్య, మాచర్ల పోషాలు, వంగ మల్లేష్, గుల్ల తిరుపతి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్**

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి ఎల్.విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ.. పిల్లలు చిన్న తనంలోనే ఏదైనా మంచి లక్ష్యాన్ని ఎంచుకొని పోటీ



తత్వంతో చదువుకోవాలని అన్నారు. పాఠశాలల కళాశాలలో తరగతి సంబంధించిన పుస్తకాలు మాత్రమే ఉంటాయని, గ్రంథాలయాలలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకునేందుకు కావాల్సిన సమాచారాన్ని సంగ్రహణ ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. పుస్తక పఠనంతోనే మనోవికాసం ఉంటుందని, పుస్తకాలే వెలుగును నింపే దీపాలని అన్నారు. ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాలలో మనకు కావాల్సిన సమాచారం లభిస్తే ఎక్కువ కాలం గుర్తుకు ఉండదని, పుస్తక పఠనం ద్వారా ఎక్కువ కాలం గుర్తుండటం పాటు అనేక రకాల ఉపయోగాలు ఉంటాయని అన్నారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించి ప్రతిభాపాట పోటీల్లో పాల్గొని గెలుపొందిన వివిధ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనంలో కే .అజయ్, జె.ప్రీతం, శివప్రసాద్, ఎండి ఫిర్దోష్.జూనియర్ వ్యాసరచన లో జి.ప్రణయ్ కుమార్, ఎస్.సిరి చందన, బి. సమీక్ష ,ఎం .ఐశ్వర్య. సీనియర్ వ్యాసరచనలో ఎస్. వివేక్, కే. సిద్ధార్థ, సిహెచ్.అర్జున్, ఎండి. అప్రోచ్. జూనియర్స్ ఉపన్యాసంలో బి .శివ యాదవ్, పి. అక్షయ, శ్రీజ,కే. అక్షయ ప్రసాద్ సీనియర్ ఉపన్యాసంలో ఎస్కి. అదిల్ హమ్మద్, ఎండి అనిక్, స్పందన. పాటల పోటీ లో కే. అభినయశ్రీ, సిహెచ్. దివ్య, బి.ఈశ్వర్, టి. నాని. ముగ్గుల పోటీ లో జూనియర్స్ లో -వి. శరణ్య, బి. రియామన్విత, టీ .తరుణి, జి. సహస్ర ,ముగ్గుల పోటీ సీనియర్స్- సిహెచ్. దివ్య, కె.అక్షయ, యం. దివ్య, శ్రీజ లకు మెమొంటో ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మీ , కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరి, నిఖిలేశ్వర్ రెడ్డి, శేఖర్, క్రాంతి కుమార్, జిల్లాలోని వివిధ శాఖ జిల్లాలోని వివిధ గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది, భూపాలపల్లి గ్రంథాలయ సిబ్బంది టి.చంద్రమౌళి, పి .రవీందర్, బి.రాకేష్, కె .మంజుల పాల్గొన్నారు.

## భూపాలపల్లి- గోదావరిఖనికి బస్సుల కొరత

**నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం**

భూపాలపల్లి జిల్లా కాటారం బస్‌స్టాప్ వద్ద సమయానికి బస్సులు రాక ఎప్పుడు చూసినా నాలుగైదు బస్సులకు సరిపడా ప్రయాణికులు నిరీక్షిస్తున్నారు. కాటారం మండల కేంద్రంలో బస్టాండ్ లేక వృద్ధులు వికలాంగులు, మహిళలు కూర్చోవడానికి సౌకర్యం లేక రోడ్డుపైనే గంటలు తరబడి బస్సుల కోసం వేచి ఉండడం దయానీయ పరిస్థితి నెలకుంది. సాయంత్రం నాలుగు గంటల నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో రద్దీ ఎక్కువ పెరుగుతుంది, భూపాలపల్లి డిపోకు చెందిన 7333, 4171, గోదావరిఖని డిపోకు చెందిన 7041, 9288, మంథని డిపోకు చెందిన1522, బస్సులు ఒకే సమయంలో ఒకేసారి ఐదు బస్సులు వెళ్లటంతో ఓవైపు విద్యార్థులు మరోవైపు పురుష, మహిళ ఉద్యోగులు, తీవ్ర అవస్థలు పడుతున్నారు. గోదావరిఖని నుండి భూపాలపల్లికి ఐదు డిపోలకు చెందిన బస్సులు నిత్యం తిరుగుతున్న బస్సుల్లో రద్దీ ఎక్కువ ఉండడంతో గోదావరిఖని నుండి కాటారం మండలంలో నిత్యం విధులు నిర్వహించే మహిళా, ఉద్యోగులు కాటారంలో సమయానికి బస్సులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా బస్సులు లేకపోవడంతో గంటల కొద్దీ ప్రయాణికులు వేచి ఉండాల్సి వస్తుంది. రోజురోజుకు జనాభా పెరుగుతుండగా బస్సుల సంఖ్య మాత్రం తగ్గిపోతోంది, సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో కాటారం మండల కేంద్రం నుండి గోదావరిఖని వరకు రెండు బస్సులను నడపాలని, ఆర్టీసీ అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

**IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE) AT JAYASHANKAR BHUPALPALLY IN M.V.O.P. NO.134 OF 2020**

Between:
Vankdoth Hunna and another ...Petitioners
And
Kovvuri Vijender and others ...Respondents

**NOTICE**

To,
R-1 Kovvuri Vijender, S/o. Sambaiah, Aged: Major, Occu: Driver of the Crime Vehicle, R/o. H. No. 4-125/10, Ghanpur (M) Village and Mandal, Jayashankar Bhupalpally District.
R-2 Kovvuri Renuka, W/o. Vijender, Aged: Major, Occu: Owner of the Crime Vehicle, R/o. H. No. 4-125/10, Ghanpur (M) Village and Mandal, Jayashankar Bhupalpally District.

Take notice that the above O.P. is posted on 13.12.2024 for your appearance. Therefore you are hereby informed to attend the Hon'ble Court on 13.12.2024 at 10.30 a.m., personally or through an Advocate, failing which the matter will be decided exparte.

Hence this notice.

**// BY ORDER OF THE COURT//**
**ADULAPURAM SRINIVAS**
**ADVOCATE**
**H.No.17-250/1**
**Jawahar Nagar Colony,**
**Jayashankar Bhupalpally District**
**Cell No. 9849449261**

# నిరుపేదలకు అండగా ఎర్రజెండా

**నిరంతరం రాజీ లేని పోరాటాలు..**

**కేంద్ర ప్రభుత్వ వైఖరి ఎండ గట్టడమే సీపీఐ (ఎం) లక్ష్యం**

**కార్పొరేట్-మతతత్వ వైఫల్యాలపై మండిపాటు**

**హాజరుకానున్న జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు**

**ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా కమిటీ నాయకులు**

**నేటి నుండి రెండ్రోజులు జిల్లా మహాసభలు - ఎరుపు మయమైన భూపాలపల్లి**

నవతెలంగాణ-భూపాలపల్లి

**సిపిఐ(ఎం) అంటే ప్రజల తరపున నిలబడే శక్తిగా అందరికీ గౌరవం, నమ్మకం. స్వార్థం, సంకుచితత్వం, సంపదలపై వ్యామోహం, పదవుల కలహాలు, కులమత రాజకీయాలూ వంటి వాటికిదూరంగా ప్రజలు తరుపున రాజీ లేని పోరాటం చేస్తున్న పార్టీగా భారత కమ్యూని పార్టీ (మార్క్సిస్టు) (సిపిఐఎం) సుపరిచితం. దేశంలో చాలా పార్టీలు రకరకాల అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయాయి. అనేక విధాలా అవకాశవాదాలతో రంగులు మార్చాయి. కాని సిపిఐ(ఎం), వామపక్షాలు ఈ యాభై ఏళ్లలోనూ సామ్యవాద భావజాలానికి లౌకిక ప్రజాస్వామ్య విలువలకు అంకితమై వాటిని కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నాయి. ఈ దేశంలో ఎర్రజండా ఎగిరిన రోజునుంచి స్వాతంత్రం సామ్యవాద భావజాలం కోసం కమ్యూనిస్టులు అంకితమై పోయారు. ప్రజల తరపున నూతన భావాలను ప్రతిపాదించిన వారు కమ్యూనిస్టులే.**

### రాజీ లేని నిరంతర పోరాటాలు..

భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా కొన్నేండ్లుగా సిపిఐ (ఎం) ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వ హిస్తున్నది. జిల్లా సమగ్ర అభివద్ధికీ 12మండలాలు, 125గ్రామాలు, 400 కిలో మీటర్లు 19 రోజుల పాటు పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో పాటు పలు సమస్యలు పాదయాత్ర బృందానికి వెల్లువెత్తాయి.గత ప్రభుత్వం పేదల ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములను గుర్తించి పేదలతో గుడిసెలు వేయించి గత 20 నెలలుగా భూపోరాటాన్ని నిర్వహిస్తున్నది. వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన సమ్మెలు, దీక్షలు, ధర్నాలు, ప్రదర్శనల్లో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొని, కార్మికవర్గానికి అండగా నిలిచింది. బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దుచేసి, కొత్త బొగ్గు బ్లాకులన్ని సింగరేణికే కేటాయించాలని, సింగరేణి పరిరక్షణ కోసం బస్సుయాత్ర చేసి కార్మికవర్గాన్ని, ప్రజలను చైతన్యం చేసింది. కాంట్రాక్టు కార్మికుల చారిత్రాత్మకమైన సమ్మెలు, పోరాటాలకు మద్దతు తెలిపింది. చెల్పూర్ జెన్కోను విస్తరించాలని, జిల్లాలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆందోళనలు నిర్వహించింది.

### ఎరుపుమయమైన భూపాలపల్లి..

దేశ ఐక్యత, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కషి చేస్తున్న సిపిఐ (ఎం) జిల్లా 3వ మహాసభల నిర్వహణకు సిద్ధమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేటి నుండి 2రోజుల పాటు జరిగే మహాసభలకు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్, గణేష్‌చౌక్, జయశంకర్ విగ్రహం వద్ద ఎర్రజెండాలతో అలంకరించారు. నేడు కారల్ మార్క్ కాలనీలోని శ్రామిక భవనం నుండి కృష్ణ కాలనీలోని అంబేద్కర్ స్టేడియం సింగరేణి మినీ కమ్యూనిటీ హాల్ వరకు ర్యాలీ నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఈ సభలకు జాతీయ నాయకులు జి. నాగయ్య, రాష్ట్ర నాయకులు జే. వెంకటేశ్‌తో పాటు పలువురు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుంది. ఈ మహాసభలకు సుమారు 300 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు.

### కార్పొరేట్- మతతత్వ వైఫల్యాలపై మండిపాటు

దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కార్పొరేట్, మతోన్మాద కుట్రలపై మండిపడుతూ ఎండగడుతున్నది. దేశ ఐక్యతకు కీలకమైన లౌకికత్వం, ఫెడలరిజం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం రక్షణ కోసం జరిగే పోరాటాలలో సిపిఎం కీలక పాత్ర నిర్వహిస్తున్నది. పాలకులు అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాల వల్ల రానున్న రోజుల్లో దేశంలో అనేక సవాళ్లు, ప్రజలకు అనేక సమస్యలు ఉత్పన్నం కానున్నాయి.

### జిల్లాలో రైల్వే మార్గం అవసరం..

జిల్లా మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, సింగరేణి, జెన్కో ఆధారాత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారం, ఎరువుల కర్మాగారం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కాలేజి, బిఇడి కాలేజి, లా కాలేజి ఏర్పాటు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. జిల్లా కేంద్రంలో వివిద కాలనీలో నివాసముంటున్న ప్రజలకు ఇంటి పట్టాలివ్వాలి. సింగరేణి, జెన్కో, మేడిగడ్డ, అన్నారం పరిశ్రమలు, మైనార్టీల సమస్యలు, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్ట పరిహారం ఇచ్చి, ఆర్, ఆర్ ప్యాకేజి ఇవ్వాలని, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పోరాటాలు చేసింది.

### జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి విస్మరించింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా జిల్లా సమగ్ర అభివద్ధికి వెయ్యి కోట్లు కేటాయించాలి. జిల్లా కేంద్రంలోని ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలి. ప్రైవేటు కార్పొరేటు ఆస్పత్రులను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని వైద్యం అందించాలి. జిల్లాలో పూర్తైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు పంచాలి. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. రైతులకు రుణ మాఫీ చేయాలి. కౌలు రైతులకు రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ, దేవాదుల నీటిని ఇతర జిల్లాలకు కాకుండా స్థానిక చెరువులు, కుంటలు నింపాలి. పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు సైడు కాలువలు నిర్మించాల్సి ఉంది.

బందు సాయిలు (సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి)

### పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి. వారిపై అటవీశాఖ అధికారుల దాడులు ఆపాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలి, దండేపల్లి గ్రామాన్ని పునర్ని మించాలి. పోడు గ్రామాలను గుర్తించే క్రమంలో పోడు గ్రామాల జాబితాలో లేని గ్రామాలను గుర్తించి వాటన్నిటిని పోడు గ్రామాల జాబితాలో చేర్చి ఎఫ్ఆర్‌సి కమిటీలు వేయాలి. పోడు భూముల సర్వే జరుగుతున్న క్రమంలో హక్కు పత్రాలు ఇవ్వటానికి 'శాటిలైట్' మ్యాప్‌ను ప్రధాన ఆధారంగా తీసుకోకూడదు. పోడు హక్కు పత్రాలు ఉన్న భూములకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని, (లీడ్ జిల్లా మేనేజర్‌కి వినతి పత్రాలు అందజేశాం. ఎస్సీ, ఎస్టీ,బీసీలకు ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలి.

పొలం రాజేందర్ (గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి)

### రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలి



దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాల అమలు చేయాలి. జిల్లాలో దళిత సామాజిక వర్గం ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ప్రజా ప్రతినిధులు అనేక హామీలనుస్తూ దళితుల ఓట్లతో గెలిచి, హామీలను అమలు చేయడం లేదు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. దళితవాడల్లో కనీస సౌకర్యాలు రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు సురక్షిత తాగునీరు అందించాలి. విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలి. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయి. రిజర్వేషన్లు తొలగిస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళితులకే మొదట ప్రాధాన్యమివ్వాలి.

గుర్రం దేవేందర్ (కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి)

## రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**పర్యాటకులకు స్వర్గధామం లక్నవరం**

**రూ.7కోట్ల వ్యయంతో అభివృద్ధి**

**మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క**

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ.7కోట్ల వ్యయంతో 3ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్‌ను) ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కష్ణారావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు. ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్‌ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ



ద్వీపాన్ని సుందరీకరించారని చెప్పారు.రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని రూ.250కోట్లు కేటాయించాలని విన్నవించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ రూ.100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**ఏజెన్సీ గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణాలతో పాటు**

**రోడ్డు నిర్మాణ పనులు**

**అంగన్‌వాడీలో పిల్లలకు ఐదు రకాల**

**ఫ్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ**

**కల్లు గీత కార్మికులకు కాటయ్య సెఫ్టి కిట్స్ పంపిణీ**

**రూ.5కోట్ల 45లక్షల నిధులతో రోడ్ల మరమ్మతుకు శంకుస్థాపన**

**నవతెలంగాణ-ములుగు**

రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన రోడ్ల ప్రత్యేక మరమ్మతుల పనులకు సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం లక్ష్మి దేవిపేటలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీశాఖ ద్వారా రూ.12వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయం తీసుకొని నిధులు సైతం కేటాయించినట్లు



తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే వారు అన్ని రంగాలలో అభివద్ధి చెంది వసతుల కల్పన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కె. శిరీష, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, లబ్దిదారులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలం బుర్గుపేటలో ఆర్ అండ్ బి నుండి రామకిష్టాపూర్ వరకు 150.00 లక్షల నిధుల అంచనతో రోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు పనులకు మంత్రి సీతక్క, కలెక్టర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

## బస్సులు, బస్టాండు సరిగా లేక ప్రజల ఇబ్బందులు

**సీపీఐ(ఎం) ములుగు టౌన్ కార్యదర్శి ఎండి సద్దాం హుస్సేన్**

**నవతెలంగాణ-ములుగు**

బస్సులు, బస్టాండు సరిగా లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) ములుగు టౌన్ కార్యదర్శి ఎండి సద్దాంహుస్సేన్ ఆరోపించారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ములుగు బస్టాండ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ ములుగుకు బస్టాండ్ మంజూరైనా ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు నిర్మాణం చేపట్టకుండా కాలం వెళ్ల దీస్తున్నారని, దీంతో ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బస్టాండ్‌లో బస్సులు సరిపడక ఒక్కోసారి నేషనల్ హైవే రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు దాకా కూడా బస్సులో నిలిచిపోవడం వల్ల మిగతా వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ములుగు ఏజెన్సీ అటవీ ప్రాంతం మారముల గ్రామాలు ఎక్కువ ఉన్న జిల్లా ఈ ప్రాంతానికి హన్మకొండ నుంచి సాయంత్రం నాలుగు దాటితే పూర్తిస్థాయిలో బస్సులు లేకపోవడం వల్ల ఏజెన్సీ దూర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌తో పాటు బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టౌన్ నాయకులు రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, భరత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు వెళ్లే దారికి నిధులు మంజూరు చేయాలి

**కలెక్టర్, ఐటీడీఏ పివోకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి**

**నవతెలంగాణ-ములుగు**

మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగూడెం నుండి పంట పొలాలకు పోయే దారిగుండా కంకర తేలి కనీసం రైతులు నడవలేని పరిస్థితి ఉందని సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవి



గౌడ్, గుట్టమీది ముస లయ్య ఆలయా ప్రచార కార్య దర్శి గుండమీది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో దుబ్బగూడెం నుండి పంట పొలాలకు పోయే దారిని పరిశీలించారు. ఈ సందర్భంగా రవిగౌడ్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిరోజు రాయినిగూడెం, పెగడపల్లి, సర్వాపూర్, దుబ్బగూడెం గ్రామాల రైతులు పంట పొలాలకు వస్తుంటారని అన్నారు. అయితే ఈరోడ్డు మొత్తం రెండు కిలోమీటర్లు కంకర తేలి కనీసం నడవలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోడ్డు పరిస్థితితో పంట పొలాలకు పోయే రైతులు ఎరువులు తీసుకొని పోవాలంటే కనీసం ట్రాక్టర్, టూ వీలర్స్ నడిచే పరిస్థితి లేదని అన్నారు. కొత్తూరు దేవుని గుట్టపై ఉన్న లక్ష్మి నర్సింహాస్వామి గుడికి పోవాలన్నా ఈ ప్రాంత ప్రజలు ఈ దారి గుండానే పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.. కావున కలెక్టర్, ఐటీడీఏ, ఫారెస్ట్ డిఎఫ్ఓ స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

## సర్వే వివరాలను సరిగ్గా నమోదు చేయండి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమగ్ర కుటుంబ సర్వే ఫారం లో ఉన్న ప్రతీప్రశ్నకి సంబందించిన వివరాలన్నీ అతి ముఖ్యమైనవని., అవన్నీ జాగ్రత్తగా డేటా ఎంట్రీ కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బుధవారం వీడియో సమావేశం మందిరంలో డేటా ఎంట్రీ గురించి మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వేలో సేకరించిన వివరాలను సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శుక్రవారం నుండి డేటా ఎంట్రీ ప్రారంభం కావాలని, అందుకు తగ్గట్టుగా మాస్టర్ ట్రైనర్లు మండలస్థాయిలో డేటాఆపరేటర్‌లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతీ మండలంలో ఉన్న ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేయలన్నారు. అవసరమైతే రెండు మూడు సార్లైనా డెమో చేపించాలన్నారు. సర్వేలో వచ్చిన వివరాలను సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసే ప్రక్రియలో...ఎక్కడ తప్పు లు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. ఏమైనా డౌట్స్ ఉంటే ఎన్యూమరేటర్ లను అడగాలన్నారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ చేయూత

- అంతిమ సంస్కారాల ఖర్చులకు రూ.62 వేలు సాయం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వడ్డిచెర్లకు చెందిన లింగాల కృష్ణమూర్తి నిరుపేద కుటుంబానికి చెందిన నాయిబ్రహ్మణుడు మృతి చెందగా వడ్డిచెర్ల హెల్పింగ్ హాండ్స్ పేరిట ఏర్పాటు చేసిన సోషల్ ప్లాట్ ఫామ్ సభ్యులు రూ.62,600లు ఆర్థికసాయంఅందజేశారు. బుధవారం మతుని కుటుంబాన్ని సందర్శించినహెల్పింగ్ హాండ్స్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కనీసం ఉండేందుకు ఇల్లు కూడా సరిగ్గా లేకుండా కడు పేదరికాన్ని అనుభవిస్తున్న కష్ణమూర్తి వారం రోజుల క్రితమే అప్పు చేసి తన కూతురు పెళ్లి చేశాడు. సరిగ్గా వారం తిరగక ముందే కష్ణమూర్తి ఆస్తమా సమస్యతో అకాల మరణం చెందగా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ముందుకువచ్చి చేయూతనిచ్చారు. అంతిమ సంస్కారాల నిమిత్తం రూ.62,600 మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను పునరుద్దరించాలి

- కలెక్టరేట్ ఎదుట ఇందిరమ్మ కాలనీవాసుల ధర్నా
- ప్రజా అవసరాలను ప్రభుత్వం గుర్తించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

బాణాపురం ఇందిరమ్మ కాలనీ పేజ్-1, ఫేజ్-2, ఏసిరెడ్డి నగర్ మూడో విడత డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలకుఅవసరమయ్యే రంగప్పచెరువు కింద ఉన్న స్మశానవాటికను పునరుద్దించాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. స్మశాన వాటికను పునరుద్దరించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఐదో వార్డు, బాణాపురం, విద్యానగర్ కాలనీ, నగర్ ఇందిరమ్మ కాలనీ, ఏసిరెడ్డీ నగర్ డబల్ బెడ్ రూం గోకుల్ నగర్ ప్రాంత ప్రజలు స్థానిక కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద బైరాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో ఎండి.మల్బుర్‌కు మెమోరాండంఅందజేశారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమానికి సీపీఐ(ఎం)జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కన క రెడ్డి మాట్లాడుతూ బాణాపురం విద్యానగర్ కాలనీ టీచర్స్ కాలనీ లాయర్ కాలనీ, గోకుల్ నగర్, ఇందిరమ్మ మెదటి విడత, రెండవ విడత, ఏసీరెడ్డి నగర్, డబల్ మరియు మూడవ విడత బెడ్ రూమ్ ఇండ్ల లో 3వేల కుటుంబాల ప్రజలు ప్రభుత్వం జాగాలు ఇచ్చిందని కానీ వారి కోసం ప్రభుత్వం స్మశాన వాటికకు స్థలం కేటాయించలేదన్నారు. కానీ అప్పుడు కొంతమంది ప్రభుత్వ స్థలం అని రంగప్ప చెరువు క్రింద మత్తడి దగ్గర దాన సంస్కారం కోసం రెండు బెడ్లను నిర్మించారు అని తెలిపారు. అక్కడనే కొన్నేళ్లుగా దహన సంస్కారాలు జరుపుకుంటున్నారన్నారు. మనిషికి కావలసింది కూడు,నీడ,గూడు చివరికి చనిపోతే ఆరడుగుల నేల అవసరమన్నారు.కానీ ఈ కాలనీల ప్రజలకు చనిపోతే ఖననం చేయడానికి ఆరడుగుల జాగా కరువైందన్నారు.

రంగప్ప చెరువు కింద ఉన్న స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేసి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అనేకమాలు తహసిల్దార్, ఆర్డీవోలకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల అవసరాలను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కమిటీసభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి, పల్లె లలిత, కళ్యాణంలింగం, బొట్లశ్రావణ్, పాము శ్రీకాంత్, శాఖకార్యదర్శి బూడిది అంజమ్మ, చీరరజిత, ఎర్ర అనిత,భూనాద్రి వెంకటేష్, ధరావత్ మహేందర్, గాడి శివ, బూడిద శ్రీకాంత్, డివైఎఫ్ఐ నాయకులు పోతుకునూరి కనకాచారి, ఎస్ఎఫ్ఐ నాయకులు యాకయ్య ఆర్య,నీలవసంత, పద్మమమత,లక్ష్మీ ఉపేంద్ర, కుమారి, సంధ్యరామ, సుధాకర్, జనగాని హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి జారిపడి కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన కోతి లక్ష్మయ్య, ఐలయ్య సోమవారం రోజు వారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కిదిగే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారిపడడంతో అతనికికాలు, తొంటి విరగగా జనగామలోని రాజమౌళి హాస్పిటల్‌కు తరలించి వారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని కాకతీయ హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడికి వైద్యకోసం ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 22న దివ్యాంగులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ధర్మకంచ మినీ స్టేడియంలో ఈ నెల 22న ఉదయం 09:00 %గూవీ% గంటలకు జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (10-17), సీనియర్స్ (18-54)విభాగాలలో జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ బుధవారం తెలిపారు. ఆటల్లో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ నిర్ధారణ కోసం, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకొని రావాలని, ఆటల పోటీలలో ప్రధమ స్థానంలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పోటీలకు పంపుతా మని వివరించారు. అందులకు : రన్నింగ్, షాట్‌పుట్, చెస్, బధిరులకు 1, రన్నింగ్ 2,షాట్ పుట్ 3,క్యారంస్, శారీరక దివ్యాంగులకు వీల్ చైర్/ట్రై సైకిల్, షాట్ పుట్ , క్యారంస్ , మానసిక దివ్యాంగులు షాట్‌పుట్, రన్నింగ్, క్యారంస్ నిర్వహిస్తున్నారని జిల్లాలోని దివ్యాంగులు ఆటల పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అచ్చిన బీరయ్య (70) కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను రూ.5వేలు ఆర్థిక సాయం కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి ఐలయ్య కర్రే నరసయ్య గవ్వల బిక్షపతి గవ్వల శ్రీను గుల్లల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధి పనులను పరిశీలన



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు, అలాగే ప్రహరీ నిర్మాణ పనులను బుధవారం ఆర్టిసి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతగా చేపట్టి ప్రజలకు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. వీరి వెంట నాయకులు గుర్రపు బాలరాజు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-పాలకుర్తి

రైతుల సమస్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగి తెలుసుకున్నారు. టూరిజం, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కష్ణారావు మండలంలోని బమ్మెర పోతన సమాధిని సందర్శించడంతోపాటు పర్యాటక పనుల పర్యవేక్షణ సమీక్ష కార్యక్రమంలో పాల్గొనే సందర్భంగా తీన్మార్ మల్లన్న రైతులతో ముచ్చటించారు. ధాన్యం కొనుగోళ్లపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అందిస్తుందని బమ్మెర గ్రామ రైతు సుడిదల కొమురయ్య తీన్మార్ మల్లన్నకు వివరించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలకు 500 బోనస్ చెల్లించిందని తెలిపారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ కి శ్రీకారం చుట్టడంతో లక్ష 30 వేల రుణమాఫీ పొందానని రైతు వివరించారు. రాష్ట్రంలో 18 వేల కోట్ల రుణమాఫీ జరగడంతో రైతులు లబ్ది పొందారని తీన్మార్ మల్లన్న రైతులకు వివరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని మహిళ రైతు శోభ తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలిచారని మహిళా రైతు వివరించారు.

## రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి



- ఏ ఎండకు ఆ గొడుగు పట్టడమే మాజీ మంత్రి ఎర్రబెల్లి నైజం
- పదేళ్ల పాలనలో ప్రజలను వంచించిన బీఆర్ఎస్
- ఎర్రబెల్లి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- రాక్షస కుటుంబ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ
- ఎర్రబెల్లి వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-పాలకుర్తి

పదేండ్ల బిఆర్ఎస్ రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తి పొందారని టూరిజం, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కష్ణారావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టూరిజం అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడమే ఎర్రబెల్లి నైజం అని విమర్శించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలన ప్రజలను వంచించిందని, ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజలు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారని వివరించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని విమర్శించారు. పదేళ్లుగా బీఆర్ఎస్ చేయని పనులను, పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందని, జీర్ణించుకోలేకనే దిగజారుడు విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పదేళ్లుగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, రాక్షస పాలనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టిన బిఆర్ఎస్ నాయకుల్లో మార్పురాలేదని ఘాటుగా విమర్శించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్‌ను విమర్శించుకుంటూ పదవుల కోసం పాకులాడిన నీచ చరిత్ర దయాకర్ రావు దేనిని అన్నారు. పాలకుర్తిలో సరైన ప్రత్యర్థి లేకపోవడమే ఆడిందే ఆటగా మారిందని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వివరించారు. పాలకుర్తి ప్రజలకు ఎర్రబెల్లి తో పీడ విరిగిందని గుర్తు చేశారు. ప్రజలుతిరస్కరించిన కేసీఆర్, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు జ్ఞానోదయం కలగడం లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు.

రాష్ట్రంలో ఉన్న వ్యవస్థలన్నింటిని ధ్వంసం చేసిన కేసీఆర్ 7000 కోట్లకు ఓఆర్‌ఆర్‌ను అమ్ముకున్నాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదని, నీతులు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. తులసి వనంలో గంజాయి మొక్క ఎవరనేది పసిగట్టే ప్రజలు 2023 ఎన్నికల్లో తొలగించారని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని, మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే మహిళలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని మాజీ మంత్రి ఎర్రబెల్లి ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హెచ్చరించారు. అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీసేందుకు పాలకుర్తి నుండే ప్రారంభిస్తామని హెచ్చరించారు. మహిళ సాధికారతను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి మహిళల సంక్షేమం కోసం కేటాయించిన శ్రీనిధి డబ్బులను స్వాహా చేశావని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధారావత్ సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, బొమ్మగానిభాస్కర్‌గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, బైకానీ ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**భక్తుల సందడితో పోటెత్తిన శ్రీ వీరాచలగుట్ట**

**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు**

**సమర్పించిన ఎమ్మెల్యే ఎంపీ అదనపు కలెక్టర్**

నవతెలంగాణ-లింగాలఘణపురం





రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడి కంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయం శ్రీరాముడు ఇక్కడ స్వయంభుగా కొలువైన క్షేత్రం మండలంలోని జీడికల్ గ్రామంలో ఉంది కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు బాగా బుధవారం శ్రీరామచంద్రస్వామి కళ్యాణమహోత్సవం భక్తజనుల కరతన ధ్వానలమధ్య రామనామంతో వీరాచల కొండ మార్మోగింది. సన్నాయి మేళ తాళాలు డోలు వాయిద్యాల మధ్య వేద పండితుల మంత్రోచ్చానా నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం కమనీయంగా రమణీయంగా అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున యాదాద్రి జిల్లా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహులు అలియాస్ మూర్తి మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి స్వామి వారికి సమర్పించారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భక్తి జనులు పోటెత్తారు. భక్తజనుల కురవాలధనులతో శ్రీ వీరాచల కొండ రామనామంతో మారు మోగింది భక్తులు కళ్యాణ రామున్ని దర్శించుకుని ముక్కులు సమర్పించుకున్నారు తీర్థప్రసాదాలను స్వీకరించారు ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కొల్లూరు నరసింహులు తహసిల్దార్ అండాలు, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, ఈవోలు వంశీ, కేకే.రాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగేందర్‌రాజు, బాబు, నాగరాజు ,రమేష్, అశోక్, డైరెక్టర్లు మోహన్, శ్రీలత, రాజిరెడ్డి , దేవస్థానం డైరెక్టర్లు, అర్చకులు, ఆలయ సిబ్బంది మల్లేశం, భరత్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలి : ఐద్వా



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో ప్రజల ప్రాణాలకు హానిగామారిన బెల్ట్‌షాపులను వెంటనే ఎత్తివేయాలని ఐద్వా జనగామజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి.షబానాలు డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా జిల్లాకమిటీ సమావేశం జిల్లాసహాయ కార్యదర్శి పందిళ్ల కళ్యాణి అధ్యక్షతన నిర్వహించగా ఇర్రి అహల్య, షబానాలు మాట్లాడుతూ జిల్లాలో మద్యం షాపులు,బెల్ట్‌షాపులు కోకొల్లలుగా పెరిగిపోయాయన్నారు. గల్లీలో కిరాణా షాపుల్లో, చిన్నహోటల్లో, ఇండ్లలో మద్యం అమ్మకాలు జరుగుతున్నా యన్నారు. ఎక్సైజ్ అధికారులు వీటిని నియంత్రించకుండా చోద్యం చూస్తున్నారన్నారు. మద్యం అందుబాటులో ఉండటం వల్ల నిరుద్యోగ యువత రైతులు, కార్మికులు మద్యానికి బానిసలై చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు. కూలీ చేసే కుటుంబాలు మగవారి కూలీ మద్యంషాపులోకి వెళుతుందని కుటుంబ భారం మహిళలపై పడుతుందన్నారు. ఉపాధి లేక ఒకపక్క పెరిగిన ధరలు ఖర్చులు పెరిగి మహిళలు వచ్చే ఆదాయంతో రెండు పూటలు కడుపు నిండా తినని పరిస్థితి ఉందన్న ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో మహిళలు రక్తహీనతతో బాధపడుతూ అనారోగ్యంతో అవస్థలు పడుతున్నారన్నారు. మద్యంవల్ల మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. పని కల్పించలేని ప్రభుత్వాలు, ధరల్ని అదుపు చేయలేని ప్రభుత్వాలు మద్యం పాలసీలకు విచ్చలవిడిగా మద్యం షాపులకు లైసెన్సులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాను నింపుకుంటున్నారన్నారు. ప్రజల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వా లకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపుతారు అని హెచ్చరించారు. వెంటనే మద్యాన్ని నియంత్రించాలని, బెల్టు షాపులను ఎత్తివేయాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు.

లేనిచో జిల్లా వ్యాప్తంగా మహిళలని సమీకరించి ఎక్సైజ్ ఆఫీసుముందు ధర్నా నిర్వహిస్తా మనీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మాకు భవాని, బండ రమాదేవి, చింతల శ్రీలత, ఎర్ర అనిత, బూడిద అంజమ్మ, దైద రాములమ్మ మానేపల్లి నిర్మల, కర్రె మమత, బండ సౌందర్య, మట్టడ శోభ, కె.మమత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి రాతపూర్వకంగా రాసిఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం డీటీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాపర్తి సోమయ్య మాట్లాడుతూ దేశంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50శాతం కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని ,దేశవ్యాప్తంగా రైతాం గానికి ఉన్నటువంటి పంట రుణాలను మాఫీ చేయాలని భూసేకరణ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగానికి రైతుభరోసా వానాకాలం యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మిక, వ్యవసాయ కార్మిక ప్రజా సమస్యలను పరిష్కరించి అన్నిపంటల ఉత్పత్తులకు 50 శాతం కనీస మద్దతు ధర ప్రకటించాలి. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ, కాంటాక్ట్ విధానాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని కూలీలకు 200 రోజుల పనిదినాన్ని అమలు చేస్తూ, రోజు వారి వేతనం రూ.600లు ఇస్తూ, పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి కౌలు రైతులకు రావలసిన అనేక పథకాలను కౌలు రైతులకు ఇవ్వాలని సూచించారు. అధిక ధరలను తగ్గిస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం పరచాలి. మతాల మధ్య విభజనఆపి, రాజ్యాంగం లో పొందు పరచుకున్న లౌకిక సాంప్రదాయను కాపాడాలన్నారు.

మహిళా సాధికారతను పెంపొందించి, మహిళలు, చిన్నపిల్లలు, గిరిజనులు, మైనార్టీలపై పెరుగుతున్న దాడులను అత్యాచారాలను, అరికట్టాలి అన్నారు. సత్వర న్యాయం అందించే న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి సోమయ్య జిల్లా అధ్యక్షుడు రైతు సంఘం రైతు సంఘం మండల అధ్యక్షుడు నీరటి కొమురయ్య ఎర్ర రవి, బొడ్డు సమ్మయ్య, పిన్నింటి సమ్మయ్య, బంగారు చిరంజీవి, బొడ్డు సమ్మయ్య, మల్లయ్య సంపత్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రాంత 13,16,30వ వార్డుల వారికి ఎన్జీవో గీత చార్య ఫౌండేషన్ సంస్థ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ బుధవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, జనగామ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, స్వచ్ఛంద గీత చార్య ఫౌండేషన్ సంస్థ కుట్టుమిషన్ల ఆర్గనైజర్‌లలిత, 13వార్డు కౌన్సిలర్ మల్లిగారిచంద్రకళ రాజు,16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచందర్, 30వ వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బంక శివ రాజ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ డాక్టర్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు పాల్గొన్నారు. నగరిగారి ప్రీతమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీల ఎలాంటి అభివృద్ధి చేయలేక సంక్షేమ పథకాలను నీరుగార్చారని, దళితులను అభివద్ధి చేస్తామని నినాదంతో ముందుకువచ్చి వారి ఓట్లను దండుకొని వారిని నట్టేట ముంచారన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాఎస్సీలకు పెద్దపీట వేసే దిశలో సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని, రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలలో దళితులకు పెద్దపీట వేసే దిశలో అడుగులు వేస్తామని, రాష్ట్ర అభివృద్ధిలో దళితులను భాగస్వాములు చేసే దిశలో పాలన ఉంటుందన్నారు

జనగామ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు గంధమాల మల్లేష్, తిప్పరపు ప్రసాద్, గంగారపు కిషన్ లు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గారిని కలిసి వారి సమస్యలను వినిపించి వారికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వంగపల్లి శ్యామ్, కడకంచి రమేష్, తోట సునీల్ లావణ్య, జాలిగం పరుశురాములు,ఎస్సీసెల్ నాయకులు బక్క ప్రవర్దన్, గొర్రె ఉమేష్,తోట జాన్, నాగిళ్ల శ్రీను, గడ్డం రాజు, నాగిళ్ల సాయి,పులి శ్రవణ్, మేకల యేసు,రోడ్డ సుధాకర్, రోడ్డ పవన్, మహమ్మద్ ఇస్మాయిల్,ఎదునూరి యాదగిరి, కరకంచి నరసన్న, బోల్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) మండల నూతన కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-దేవరుప్పుల

నూతన మండల కార్యదర్శిగా ఇంటి వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగరాజుపల్లిలో తుమ్మ గార్డెన్‌లో కాచం కృష్ణమూర్తి పేరుతో సీపీఐ(ఎం) 5వ మండలమహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఇంటి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులుగా రెడ్డి రాజుల నారాయణ, గడ్డంయాదగిరి, బి.వెంకన్న, పయ్యావుల బిక్షపతి, మాదారపు ఉప్పలయ్య, ఐలాపురం నరసమ్మ, దాసగాని సుమా, ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు .

## పీఎన్ఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

డిసెంబర్ 7 8 తేదీల్లో జనగామలో జరుగు ప్రజానాట్య మండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు సాంబరాజు యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కార్యాలయంలో కంత్రి ఐలయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాంబరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత దోపిడి సమాజాన్ని కూల్చి సోషలిస్టు వ్యవస్థను ఈ దేశంలో తీసుకురావడానికి మార్క్సిస్టు లేనినిస్ట్ సిద్ధాంతం ఆధారంగా దేశంలో వర్గ పోరాటాలు నిర్వహించి ప్రజలను ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు తెలంగాణ సమాజంలో రైతులు కూలీలు ఉద్యోగులు కార్మికులు విభజనను మహిళలు విద్యార్థులు చిరు వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజా కలల ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ప్రజానాట్య మండలి ఆటాపాటలతో చైతన్యంచేస్తుందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక కళారూపాలు ప్రదర్శిస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ పోరాటాల రంగస్థలిగా ప్రజానాట్యమండలి నిలిచిందని అన్నారు.

రాబోయే కాలంలో మరింత ప్రజా ఉద్యమాలకు పదులు పెట్టే విధంగా కళలను అభివద్ధి చేయడానికి రెండు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, మేకల ప్రసాద్, బోనాద్రి వెంకటాద్రి, ఇంజ ఎల్లయ్య, కళ్యాణం లింగంలు పాల్గొన్నారు.

## కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచితస్థానం

**నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ ప్రమాణ స్వీకారం**

**మార్కెట్ అభివృద్ధికి మరింత కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడే నాయకులకు కార్యకర్తలకు ఆలస్యమైన సముచిత స్థానము లభిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. బుధవారం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరామ్, వైస్ చైర్మన్ ఈరేటి సాయికృష్ణతో పాటు పాలక వర్గ సభ్యులచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అపోహలను తిప్పికొట్టాలని వారికి దీటుగా ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసి ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని నూతనంగా ఎన్నికైన పాలక మండల సభ్యులు రైతులతో అనుసంధానంగా ఉంటూ మార్కెట్ అభివద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గతంలో కాకుండా వ్యవసాయ మార్కెట్లో క్రయవిక్రయాలు జరిగేందుకు చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు పాలకమండ సభ్యులంతా మార్కెట్లో కొనుగోలు జరిగేలా కృషి చేయాలని మార్కెట్లో కొనుగోలు చేయడం వల్ల రైతులు దూల ప్రాంతాలు వెళ్లకుండా దళారి వ్యవస్థ నమ్మకుండా రైతులు మార్కెట్లో అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని దానికి మరింత సహాయ సహకారాలు పాలకుర్తి ఎమ్మెల్యేగా నేను బాధ్యత వహిస్తానన్నారు.

ఏది ఏమైనా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులు ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటే చుట్టుపక్క గ్రామాల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.పాత,కొత్త కార్యకర్తలను తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లో అత్యధిక సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు, జడ్పిటిసి లను గెలిపించుకునేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, బ్లాక్, మండల , గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మానుకోట పట్టణ అభివృద్ధిని ప్రణాళిక బద్ధంగా చేస్తాను..

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణాభివృద్ధికి దశల వారిగా నిధులు కేటాయించి ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపల్‌లోని 29వ వార్డులో రూ.10 లక్షల జనరల్ ఫండ్ నుండి న్యూ డెమోక్రసీ పార్టీ ఆఫీస్ నుండీ రామకృష్ణ ఇంటి వరకు సీసీ రోడ్డుకు రూ. 5లక్షలు, నిరుడు వెంకటేశ్వర్లు ఇంటి నుండీ బస్టాండ్ రోడ్డుకు రూ.5లక్షలు మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా 29వ వార్డు సభ్యులు సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మానుకోటలోని అన్ని వార్డులలోలో అండర్ డ్రైనేజి నిర్మాణం కోసం సీఎంని నిధులు కోరగా సీఎం ఒప్పుకున్నారని తెలిపారు. మానుకోట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణంకు డీపీర్ చేయిస్తానన్నారు. వార్డులోని ఇంటర్నల్ రోడ్స్ సైడ్ డ్రైన్ నిర్మాణాలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యురాలు బేతమళ్ళ విజయలక్ష్మి, ప్రజానాట్యమండలి నాయకులు నూనె శ్రీనివాస్ , బోయిన సునీత, నాయిని శిరీష, జక్కుల చిన్న కాంగ్రెస్ నాయకులు 14వ వార్డు కౌన్సిలర్ పోతారాజు రాజు, నిమ్మల శ్రీనివాస్ కోప్షన్ సభ్యులు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిలా అధ్యక్షులు ఖలీల్, పాడిశాల వెంకన్న తప్పెట్ల రవి , లింగాలా వీరస్వామి , శ్రీనివాస్ అక్కి ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## తన భర్తను శంకర్‌నాయకే చంపించాడు

### టిఆర్ఎస్ అక్రమాలు వెలికి తీసినందుకే హత్య

### మృతుడు బానోతు రవికుమార్ సతీమణి బానోతు పూజ



నవతెలంగాణ-మహబూబాబాద్

టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అవినీతి అక్రమాలు భూకబ్జాలు, మెడికల్ కాలేజీ కోసం గిరిజన భూములను సేకరణకు నిరసనగా పోరాడినందుకే నా భర్త వార్డు కౌన్సిలర్ బానోత్ రవికుమార్‌ను శంకర్ నాయక్ చంపించాడని నా కుటుంబాన్ని రోడ్డున పడేశారని మృతుడు బానోతు రవికుమార్ భార్య బానోతు పూజ అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌ల సమక్షంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈసందర్భంగా బానోతు పూజ మాట్లాడుతూ మెడికల్ కళాశాల కోసం ప్రభుత్వం గిరిజన భూములను లాక్కోవడానికి నిరసనగా తన భర్త పోరాటం చేశాడని అది జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన భర్తను బెదిరించారన్నారు. నా భర్త వినకపోవడంతో రూ.రెండు కోట్ల రూపాయలు ఇస్తామని, కారు కొనిస్తామని మభ్య పెట్టారని అయినా రవికుమార్ వినలేదన్నారు. అందుకే శంకర్ నాయక్ చంపించాడన్నారు. శంకర్‌నాయక్ ప్రభుత్వ భూములను ఆక్రమించిన విషయం ఎవరెవరి బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించిన విషయం అంతా రవికుమార్‌కు తెలుసన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన గిరిజనులకు న్యాయం చేయాలని రవికుమార్ ఎంతో పోరాటం చేశారన్నారు. ఇక్కడ టిఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలను కేటీఆర్‌కు వివరించినా పట్టించుకోలేదన్నారు. సాంక్రియతండాలో తాను స్వయంగా బొడ్రాయి వేయించే ఖర్చు భరిస్తానని శంకర్ నాయక్ చెప్పాడని వేయించలేదని రవికుమార్ చనిపోయిన తర్వాత సాంక్రియ తండాలో బొడ్రాయి శిలాఫలకంపై రవికుమార్ పేరు కూడా తీయించారని ఆవేదన వ్యక్తం చేసింది. రవికుమార్ మరణం అనంతరం తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, అసంపూర్తిగా ఉన్న తన గృహాన్ని పూర్తి చేసుకునేందుకు డబుల్ బెడ్ రూమ్ నిధులు ఇస్తామని తన పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తామని చెప్పి ఏ ఒక్కటి చేయలేదని, కాళ్ళ మీద పడ్డా కనికరించలేదన్నారు. మెడికల్ కళాశాలలో తనకు కనీసం సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ అయిన ఇవ్వాలని ప్రాధేయపడినా వినిపించుకోలేదన్నారు. తాను ఏం తప్పు చేశానని తన కుటుంబం ఏం పాపం చేసిందని రవికుమార్‌ను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబం రోడ్డున పడిందని తన కుమారుడు అనాథ ఆశ్రమంలో ఉన్నాడని కన్నీటి పర్యంతమయింది. గిరిజనులకు న్యాయం జరగాలని పోరాడిన రవికుమార్ ను హత్య చేసిన పాపం బీఆర్ఎస్‌దేనని ఆవేదన వ్యక్తం చేసింది. రవికుమార్ హత్యకు, గిరిజనులకు న్యాయం జరగాలని, గిరిజనుల భూములు తిరిగి గిరిజనులకు ఇచ్చి వేయాలని పూజ డిమాండ్ చేసింది. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్




నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని అయోధ్యపురం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం రాశులను, తేమను పరిశీలించారు. ఈసందర్భంగా నిర్వాహకులకు కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, ఓపి ఎమ్మెస్, ఆన్‌లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలని, రవాణ చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహకులు, ఇన్‌ఛార్జ్‌లు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలన్నారు, ఈకార్యక్రమంలో తాసిల్దార్ శ్వేత, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, కేసముద్రం, కల్వల గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, గిరిజన కార్పొరేషన్, ఐకేపీ, సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, ఓపి ఎంఎస్ ఆన్‌లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణ చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట సెంటర్ నిర్వాహకులు మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, కేసముద్రం ఇన్‌ఛార్జ్ తహసిల్దార్ ఎర్రయ్య, వ్యవసాయ అధికారి వెంకన్న ఎంపీడీవో, ఏఈవోలు సంబంధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్

నవతెలంగాణ-తొర్రూరు



శాంతి భద్రత ల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ కోరారు. ఆలిండియా బేడ బుడగ జంగం ప్రధాన కార్యదర్శి, దళిత రత్న అవార్డు గ్రహీత తూర్పాటి పాండు ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు బుధవారం డీఎస్పీ కృష్ణ కిషోర్‌ను స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు స్థానికులు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. తొర్రూర్‌ను నేర రహిత డివిజన్‌గా తీర్చి తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు పస్తం హుస్సేన్, కె.గురువయ్య, కొండపల్లి శేషాద్రి, చిల్లా గురువయ్య, గంధం వెంకటేశ్వర్లు, కిన్నెర వెంకన్న, కె.లక్ష్మీనరసింహ, కె.పెద్దబాబు, ఆర్.రమణ, ఆర్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

రైతులకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. ఐకెపి కేంద్రం ను, శ్రీలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు పొడుపు గంటి మంగమ్మ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కోసం నర్సింహులపేట మండలంలోని వంతాడ్పుల, ముంగిమడుగు, గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధర అందించడంలో ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. ధాన్యం కేంద్రాలదను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు గన్ని సంచులు లారీల కొరత లేకుండా చూస్తామని నాణ్యత కలిగిన ఏ- గ్రేడ్ రకానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర, బోనస్ రూ.500, అందేలా చూస్తామని వారన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. బుధవారం అయా గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ జి.నాగరాజు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు భీముడునాయక్, సమ్మయ్య, ఎమ్మెస్ ఎ.మైసూర్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ సుంకు శశిరేఖ, శోభ, రైతులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/నెల్లికుదురు



ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం ఇచ్చే బోనస్ పొందాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. బుధవారం నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు, ఆనాడు రైతులకు రూ.లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. దేశానికే అన్నం పెట్టే రైతన్నలు ఉన్నారు కాబట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీ ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, యూత్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రవాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




### సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్‌లో ప్రైవేట్ అండ్ పబ్లిక్‌కు ట్రాన్స్‌పోర్ట్ రంగ ట్రాలీ కార్మికులు 30 మంది బుధవారం సీఐటీయూలో చేరడం జరిగింది .ఈసందర్భంగా సీఐటీయూ ఆఫీసులో వోడాపెల్లి భద్రయ్య, రేస్ వీరన్నల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సాధుల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు రవాణ రంగం మీద ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్నారని, వీరిలో ఎక్కువ శాతం మంది చదువుకున్న యువకులు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన ప్రైవేట్ ఫైనాన్స్ లోన్లు తీసుకొని ఈరంగంలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవన్నారు. పైగా వీరిపై ట్రాఫిక్ పోలీస్, రవాణాశాఖ అధికారులు విపరీతమైన పెనాల్టీలు వేస్తున్నారన్నారు. దీని వలన కార్మికులపై విపరీతమైన భారం పడుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థలోనూ ప్రజలకు సేవలందించడంలోనూ ఈరంగం కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రైవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి 11 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అదేవిధంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్. చేశారు. లేనివిడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య. ప్రైవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, సీపీఐ(ఎం) సిటీ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు, టూటౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న, దేవత్ హేమానాయక్, ఎండి ఉస్మాన్, ఆఫీస్ సెక్రటరీ మచ్చ వెంకన్న, కార్మికులు వేల్మకొండ భిక్షపతి, ఐలయ్య, అల్లి దుర్గేష్, తునికి ఎల్లయ్య ఎండి జాన్పియా, బానోతు విజయ్, వెలికట్టే శ్రీశైలం, మారగాని ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

### సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న డిమాండ్

### మరిపెడ తహసీల్దార్ కు వినతి

నవతెలంగాణ-మరిపెడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని, కార్మికుల పొట్టలు కొట్టడానికి వాళ్ల నిధులు కాజేయడానికి హెల్త్‌క్యాంప్‌ల పేరుతో వస్తున్న బోగస్ హెల్త్ సర్వీస్ సెంటర్లను నివారించాలని సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ కార్మికుల కష్టార్జితాన్ని సెస్సుల పేరుతో ప్రభుత్వం పన్ను వసూళ్లు చేసిందని, కార్మిక హెల్పర్ బోర్డు నుండి నిధులను దుర్వినియోగం చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు. అంతేగాక కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని ఆరోపించారు. అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వడ్డీ లేని రుణాలు బ్యాంకుల ద్వారా చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న, మండల నాయకులు జినక సైదులు, కామెండ్ల వెంకన్న, బల్లెం పాపయ్య, మహేశ్వరి, రమణ, ఉప్పలమ్మ తదితరులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సూరయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్ యూనియన్ తోటి డ్రైవర్ మిత్రులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. యూనియన్ నాయకులు ఉపాధ్యక్షుడు మలిశెట్టి శోభన్, కోశాధికారి మహమ్మద్ రహీం ఆధ్వర్యంలో రూ.15 వేలు సూరయ్య భార్య భారతమ్మకు అందజేశారు. ఈకార్యక్రమంలో కార్ యూనియన్ సభ్యులు బండి సంతు, కందునూరి శ్రీను, గంజి రమేష్‌రెడ్డి, జాటోతు హరిచంద్, కొనకటి నాగరాజు, మంచాల అశోక్, ప్రభాకర్ చారి, పూజారి వెంకన్న, కార్తీక్, పవన్, నబి, రాము, అశోక్, రంజిత్, హరికృష్ణ, రాజ్‌కుమార్, అజయ్, చందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మున్సిపల్ చైర్ పర్సన్ రవినాయక్ పరామర్శ

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు షేక్ హుస్సేన్ తండ్రి కో-ఆప్షన్ సభ్యులు ఖైరున్ మామ ఖాసీం మేస్త్రీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుమారుడు హుస్సేన్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఖాసీం ఆత్మశాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్ జాటోతు కౌసల్య, గణేష్, తదితరులు ఉన్నారు.



## నేటి బీఆర్ఎస్ అందోళనకు తరలి రండి

నవతెలంగాణ-గార్ల:

లగచర్ల గ్రామంలో అర్ధరాత్రి గిరిజన లంబాడి బిడ్డలపై దమనకాండను నిరసిస్తూ బాధితులకు అండగా నేడు(గురువారం) ఉదయం 9 గంటలకు జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట జరిగే అందోళనకు పార్టీ శ్రేణులు తరలి రావాలని అ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ అందోళనకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు అవుతున్నారని, ఈధర్నాకు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అందోళనను జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆనందరావు



నవతెలంగాణ-బయ్యారం:

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్లెం ఆనందరావు విమర్శించారు. బుధవారం మండలంలోని కొత్తపేట శాఖ సమావేశం కడారి విజయ అధ్యక్షత ఏర్పాటును చేశారు. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు, రైతు బీమా, పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయకపోగా నేడు పండించిన పంటలను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారరన్నారు ప్రపంచ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారతదేశంలో వాటిని తగ్గించుకోకుండా బీజేపీ ప్రభుత్వం మోడీ నిర్లక్ష్యం చేస్తున్నారని, నిత్యవస సరుకులు సామాన్యులు కొనలేని పరిసితులు ఉన్నాయని, తక్షణమే ధరలు తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో మంద దేవదానం, ఈర్రి భిక్షం, సుగుణమ్మ, భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు, కమల, రాములు, ముత్యాలు, రవి, రాంబాబు, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:



బకాయిలో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ అన్నారు. ఆసంఘం మండల మహాసభ బుధవారం కేంద్ర ప్రాథమిక పాఠశాలలో జి.రమణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో సీనియార్టీ జాబితాలోని మిగతా ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని, పీఆర్‌సీ కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఈ సమావేశంలో బయ్యారం మండల నూతన కమిటీని ఎన్నికల అధికారిగా కె.యాకూబ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుగులోతు బాలునాయక్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రధాన కార్యదర్శిగా గంగావత్ వెంకన్న, ఉపాధ్యక్షులుగా తురసం శ్రీను, అరుణాదేవి, కోశాధికారిగా వేముల రమేష్, కార్యదర్శులుగా యూ.సురేష్, ఉప్పల శ్రీనివాస్, రామకృష్ణ, టి.తులసీదాసు, ఎల్.భాస్కర్, ఆడిటర్‌గా జి.కాంతారావు, జిల్లా కౌన్సిలర్‌గా జీవీ రమణమ్మ, బి.సునీల్, శ్రీను, వి.రమేష్, బి.వెంకటరామ్, వై.శ్రీనివాసరావు, ఆర్‌వీ ప్రసాద్, ఎస్.సాధ్యమణి, జి. బద్రులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ..

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ సహకారంతో టై, బెల్ట్‌లు ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభారాణి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోటరీ క్లబ్ వరంగల్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వారు పాఠశాలకు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రతి సంవత్సరం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్‌లు, ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నారని చెప్పారు. వీటితో పాటు విద్యార్థులకు 10 సైకిళ్ళు కూడా బహుకరించారని తెలిపారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు రాజగోపాల్, కార్యదర్శి వేణుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత


నవతెలంగాణ-బయ్యారం:

బాధిత మహిళ పోగొట్టుకున్న మొబైల్ ఫోను ఏడు రోజులలో కనిపెట్టి బుధవారం స్థానిక ఎస్సై తిరుపతి తిరిగి వారికి అందజేశారు. ఈసందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ ఇటీవలే మండలంలోని గంధంపల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహానికి హాజరై మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న పోలోజు సృజన అనే మహిళ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం జరిగిందన్నారు.. పోయిన ఫోన్ వరంగల్‌లో ఉందని కనిపెట్టి సంబంధిత వారికి అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ బధావత్ సోముకు మాజీ ఎంపీ కవిత పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండలలోని పోనుగోడు మాజీ ఎంపీటీసీ బధావత్ సోము తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుం బాన్ని మాజీ ఎంపీ, మహబూబాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలో తు కవిత పరామర్శించారు. చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీ వెంట మాజీ ఎంపీపీ ఆరే వీరన్న, సంపత్ రావు, సురేందర్ కటర్ సింగ్, నర్సింహనాయక్, రహీమ్‌పాషాలు పాల్గొన్నారు.



## జాదరవ్‌పేట (ఇప్పలపల్లి) గ్రామ కమిటి ఎన్నిక

నవతెలంగాణ మల్హర్‌రావు/కాటారం



అఖిల భారత యాదవ మహాసభ కాటారం డివిజన్ హాడక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని జాదరవ్ పేట(ఇప్పలపల్లి) గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని నియమించారు. గౌరవ అధ్యక్షుడుగా ఆత్మకూరు కొమురయ్య యాదవ్, అధ్యక్షుడుగా ఆత్మకూరు కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా ములకల సంపత్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా పర్శవెని మహేష్ యాదవ్,కోశాధికారిగా పర్శవెని శేఖర్ యాదవ్,సహాయ కార్యదర్శిగా మదరవేని పోషమల్లు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినేని ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్‌యాదవ్, రాజ్‌కుమార్‌యాదవ్, తొట్ల శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి ఎన్జీఓ తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షులుగా కొరిపెల్లి ప్రశాంత్

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొరిపెల్లి ప్రశాంత్ జాతీయ మానవహక్కుల మండలి ఎన్జీఓ తెలంగాణ నార్త్‌జోన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన మానవ హక్కుల మండలి ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాస్‌రావుకు కొరిపెల్లి ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, నార్త్ జోన్‌లోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మానవహక్కుల పట్ల చైతన్యం, హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేస్తామని ప్రశాంత్ హామీ ఇచ్చారు.

## గ్రంథాలయాలే నేటి విజ్ఞాన దిశా నిర్దేశాలు

### డిగ్రీ కళాశాల డాక్టర్ ప్రిన్సిపాల్ రమణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్రంథాలయాలే నేటి విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల దిశ నిర్దేశాలు అని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమణారావు విద్యార్థులకు సూచించారు. బుధ వారం కళాశాల గ్రంథా లయ శాఖ ఆధ్వర్యంలో 57 జాతీయ గ్రంథా లయ వారో త్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో ఉన్నతస్థాయిని చేరడానికి ఉన్నత చదువులు అభ్యసించడానికి కళాశాలలోని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనంతో మేధాశక్తి ఎంతగానో పెంపొందించుకోవచ్చు అని సూచించారు. పుస్తక ప్రదర్శనలో టీజీపీఎస్సీ గ్రూపు, టీజీ ఈడి. సెట్ లా సెట్ పీజీ సెట్, ఐఐటీ జామ్, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్ కుమారస్వామి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపెల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఈర్ల రమేష్ హమాలీ కూలి పని చేసుకుంటూ ఇంటిని పోషించుకుంటున్నాడు. గత కొన్ని రోజుల క్రితం అతని భార్య అనారోగ్యంతో చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అమ్మ ప్రేమకు దూరమయ్యారు. ఇటీవల వారి నాన్న కూడా హమాలి పని చేస్తుండగా లారీ పైనుంచి కిందపడి అతని కాలు విరిగిపోవడంతో అప్పటి నుండి వారి నాన్న మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో ఇల్లు గడవని పరిస్థితి నెలకొనడంతో వారి నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆ పిల్లలకు భరోసా కల్పిస్తూ రూ.5000 వేలు ఆర్థిక సహాయ అందజేశారు. కార్యక్రమానికి ఫౌండేషన్ జాయింట్ సెక్యూరిటీ కొత్తపల్లి రాజు, మండల ఇంచార్జ్ ఆకుల ప్రతాప్,యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు పాల్గొన్నారు.



## తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియెషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రత్నకర్‌రావు, ప్రదాన కార్యదర్శిగా సదానందంను ఏకగ్రీవంగా బుధవారం ఎన్ను కున్నారు. కెటిపిపి బ్రాంచ్ కార్యదర్శిగా మాకులోతు సంతోష్, కోశాధికారిగా రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా తిరుపతి గౌడ్ (సివిల్ విభాగం) శ్రద్ధానంద, నర్సయ్య, భాస్కర్, శకుంతలా దేవి.మహిళ అధ్యక్షురాలుగా శతి, కేటిపిపి నుండి సెంట్రల్ కమిటీ సభ్యులుగా పుట్ట తిరుపతి (మెకానికల్), సెక్రెటరీగా చీకటి నరేష్, ఓయిల్ సెక్రెటరీగా వంశీకష్ణ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా శంకరయ్య, (ఆడిట్ కమిటి మెంబర్‌గా శ్రీధర్ టెలికాం, రిప్రజెటీక్ లింగానాయక్, సుజిత్ ఎగ్జిక్యూటిల్ మెయిబర్సీగా జ్యోతి, ఈ సందర్భంగా బుధవారం కేటీపిపి చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, ఇంజనీర్ల సమస్యలను సీఈ దృష్టికి తీసుకెళ్లారు.



## కోటగుళ్లలో పూజలు నిర్వహించిన మెపా అధ్యక్షుడు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెసనల్ అసోసి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సంగీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్లకు వచ్చిన శ్రీనివాస్ సంగీత దంపతులను ముదిరాజ్ మహాసభ మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు చాడ కృష్ణస్వామి, ముదిరాజ్ సోషల్ మీడియా ఇన్చార్జి జోడు ప్రదీప్, మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్, జిల్లా నాయకులు ఆకుల సుభాష్, మెపా జిల్లా కోశాధికారి జోడు ఈశ్వర్,అల్లం స్వామి,జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మెట కష్ణ, మత్స్యశాఖ మాజీ సొసైటీ చైర్మన్ మునిగాల రమేష్,ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్, ఇడబోయిన రాకేష్, శివకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నహిస్తున్న కుల గణన సర్వేలో చల్లగరిగ గ్రామానికి చెందిన బిసి ఎ కులానికి చెందిన బాలసంతలు ఎస్సీ కులానికి చెందిన బేడ బాడిగ జంగాల కులస్థులమని వివరాలు చెబుతూ తప్పుదోవ పట్టిస్తున్నారని మండలంలోని చల్లగరిగ గ్రామస్థులు తహశీల్దార్ హేమకు వినతి పత్రం అందజేశారు. కొన్నేండ్లుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందని, మండల జిల్లా అధికారులను కలిసి బాలసంతలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రం ఇవ్వొద్దని చెప్పామని తెలిపారు. మళ్లీ ఇపుడు సర్వేలో భాగంగా బాలసంతలు బిసి ఎ కులం కాకుండా బేడ బుడిగ జంగాలమని ఎస్సీ కులస్థులమని చెప్పడం సరైంది కాదన్నారు. ఈ అంశంపై వెంటనే తగిన చర్యలు తీసుకొని తప్పుడు సమాచారంపై తిరిగి పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామసభ నిర్వహించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జెర్రిపోతుల ఓదయ్య, దూడపాక సారయ్య, సిరిపెల్లి సారయ్య, కాంగ్రెస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమిడి రఘుపతి, కొల్లూరి అశోక్, నోముల శివశంకర్, దూడపాక రాజు, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 'పుట్ట మధు' పరామర్శ

. నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెలకు చెందిన జనగామ చిన్న సమ్మయ్య, జనగామ రమేష్, సర్వాయిపేట గ్రామంలో కుమ్మరి అరవింద్ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాళ్లు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కృష్ణారావు కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు.



# నామినేటెడ్.. ఇంకెప్పుడో ?

### హస్తం' పార్టీలో ఆశావహుల ఎదురుచూపు


### ఏడాదవుతున్నా పదవులు దక్కడం లేదని ఆవేదన

నవ తెలంగాణ-మల్హర్‌రావు

,హస్తం' పార్టీలో నామినేటెడ్ పదవులపై కార్యకర్తలకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఇప్పుడు.. అప్పుడు అంటూ అధిష్టానం జాప్యం చేస్తుండడంతో వారిలో నిరాశ కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన మొదట్లో కనిపించిన సంబరం కొద్ది రోజులకే పరిమితమైంది. పదవుల భర్తీ విషయంలో కొనసాగుతున్న తాత్సారం వారిని అసంతప్తికి గురి చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఓ వైపు ఏడాది సమీపిస్తోంది. ఇకనైనా అధిష్టానం వీటి విషయంలో దష్టి సారిస్తుందా.. లేదా అనే చర్చ శ్రేణుల్లో మొదలైంది. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఫోకస్ ఉంటుందని చెప్పినట్లుగా పార్టీ నిర్ణయం..తీసుకుంటుందా..లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అనే అంశం ఏదైనా ముందుకు వస్తుందా అనే అనుమానం వారిలో వ్యక్తమవుతుంది.

**అందని ద్రాక్షలా...**

మంథని నియోజకవర్గంలో కాటారం, కమాన్‌పూర్, మంథని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాలను నియమించాల్సివుంది. చైర్మన్లను నియమించడంలో అంతులేని జాప్యం కొనసాగుతుంది. పంటల కొనుగోలు సీజన్ కంటే ముందే వీటిని భర్తీ చేస్తారని ఊహించినప్పటికీ ఇప్పటికీ వాటి విషయంలో ముందడుగు పడటంలేదు. ప్రధానంగా నియోజకవర్గంలో



మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ప్రాధాన్యత ఉంది.ఈ పదవికి మల్హార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య పేరు బలంగా వినిపిస్తోంది. వీరితో పాటు కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ పాలకవర్గం నియామకాలపై అసలు ప్రస్తావనే రాకపోవడంతో వీటిని ఆశిస్తున్న పలువురు నాయకులకు మింగుడుపడని వ్యవహారంలా కనిపిస్తుంది. పార్టీ అధికారంలోకి వచ్చేలా విశేషంగా కృషి చేసినప్పటికీ కార్యకర్తలుగా తమకు న్యాయం దక్కడం లేదన్న ఆవేదన వారిలో కనిపిస్తుంది. వీటితో పాటు ఆత్మ కమిటీల నియామకంలోనూ పలువురు ఆశావహులు పార్టీ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

# పరిశ్రమలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### కేంద్ర సహాయ మంత్రి నిమూబెన్ జయంతి భాయ్ జంభానియా

నవతెలంగాణ-గణపురం

పరిశ్రమలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని. మిల్లెట్ ప్రాసెస్సింగ్ యూనిట్ చాలా బావుంది. మిల్లెట్స్ తో చేసిన స్వీట్స్ అద్భుతంగా ఉందని కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా తెలిపారు. బుధవారం మండ లంలోని, చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ పరిశ్రమను పరిశీలించారు.ఈ సంద ర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు మిల్లెట్స్‌తో తయారు చేసిన మల్టీ గ్రేన్ జావ, రాగి లడ్డు రుచి చూసి చాలా బావుందని తెలుగులో అభినందించారు. ఈ సందర్భంగా వైద్య, డిఆర్డీఏ, మత్స్య వ్యవసాయ, ఉద్యాన, సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటోందని తెలిపారు. గత పదేండ్లలో ప్రతి రంగం మిషన్ మోడ్‌లో అభివృద్ధిలో ఉందని పేర్కొన్నారు. దేశంలోని ఏ మూలా కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోందని పేర్కొన్నారు. నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ



ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, మనదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ యొక్క అభివృద్ధి ప్రయోజనాలను ప్రతి భారతీయుడు పొందేలా చూస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యంత వెనుక బడిన అభివృద్ధి చెందని 112 జిల్లాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నీతిఆయోగ్ యాస్పి రేషనల్ జిల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2018లో ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం ప్రారంభించబడిందని అన్నారు. ఆకాంక్ష జిల్లా కార్యక్రమం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మన సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అందుకే ఆకాంక్ష జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిస్తోందన్నారు. ఈ జిల్లాల్లోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం మీ ఇంటి వద్దే ఉందని పేర్కొన్నారు. ఈ రోజు నేను ప్రధాన మంత్రి గారి సూచనల మేరకు మిమ్మల్ని కలవడానికి ఇక్కడికి వచ్చానని, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మీ అందరి సహకారంతో భూపాలపల్లి జిల్లా అభివద్ధికి మరింత ఊతం ఇచ్చేందుకు వచ్చానని.పేర్కొన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అనే నినాదంతో అందరు అభివద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అంతకు ముందు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేసి ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యాస్పిరేషన్ లక్ష్యాలు సాధనలో ముందంజలో ఉన్నందుకు ప్రత్యేక నిధులు 10.కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నుండి తయారు చేసిన మిల్లెట్ ఆహార పదార్థాలు అంగన్ వాడి కేంద్రాల్లోకి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారం అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాస్పి రేషనల్ పారా మీటర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు జిల్లాకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలల్లో అదనపు కార్యదర్శి ఖుషప్తు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ. మంగిలాల్, సిపిఓ బాబూరావు, డిఆర్డీఓ అవినాష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యాన అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సంక్షేమ అధికారి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో ఆగం చేసిండ్లు

### - ఏడాది కావస్తున్నా హామీలు అమలు చేయలే

### -పథకాల అమలులో మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ విఫలం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహదేవపూర్

సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420 మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా పలిమెల మండలంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని అన్నారు.



వంద రోజులు పూర్తియిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, గహజ్యోతి పేరు మీద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను మోసం చేశారు అని, మళ్లీ బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మరిచి విజయోత్సవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలిమేల. మహదేవపూర్ మండలాల బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి. లింగంపెల్లి శ్రీనివాసరావు నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు గీత యువజననాయకులు జక్కు రాకేష్ లంగారి రవీందర్ తిరుపతి సంతోష్ సూరిబాబు బాలు ప్రశాంత్ కిష్టయ్య సమ్మిరెడ్డి నారాయణ భాస్కర్ రామ్మూర్తి సమ్మయ్య గట్టయ్య అశోక్ రాజక్క స్వాతి భద్రయ్య శ్రీనివాస్ సత్యనారాయణ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పాత ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు మట్టి అమ్మకం

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన డీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు మట్టిని కాంట్రాక్టర్ లోతుగా తీసి అమ్ము కుంటున్నాడని ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం రోడ్డు పనులు డబుల్‌బెడ్ రూలను పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించి గత ప్రభుత్వం షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లను నిర్మించడం జరిగిందని, ఆ ఇండ్లు లబ్ధిదారులకు పంచకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబించడం ద్వారా నిరుపయోగంగా మారాయని అన్నారు. ఇప్పుడున్న



ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌లను లబ్ధిదారులకు పంచకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు. పాత ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డును మరమ్మత్తు ,కొత్త రోడ్డు నిర్మాణం పేరుతో ఎత్తుగా ఉన్న రోడ్డును 5మీటర్ల లోతుతో రోడ్డు తవ్వడం జరిగిందని, ఇప్పుడున్న ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఎత్తున్న రోడ్డును ఎక్కువ లోతుతో మట్టిని తీయడం ద్వారా చుట్టుప్రక్కల ఇల్లు కట్టుకున్న కుటుంబాలు, ప్రస్తుత డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు వరద ముంపుకు గురై అవకాశాలు ఉన్నాయని వాపోయారు. మరోపక్క పాత ఎమ్మార్వో ఆఫీస్ అనుకొని గోదాం నిర్మాణం చేయడం ద్వారా నిత్యం ఎక్కువ లోడు ట్రాన్స్పోర్ట్ తో వెళుతున్న లారీల వల్ల రోడ్డు గుంతల మయంగా మారిందని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా రోడ్డు నిర్మాణం చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోగిల జితేందర్, మండల కన్వీనర్ కుర్రిస్వామినాథన్, ఇంజవెల్లి విక్రమ్ పాల్గొన్నారు.

## బాలలను పనిలో చేర్పించుకోవద్దు

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

మెకానిక్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులలో బాలలను పనిలో చేర్చుకొవద్దనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ సూచించారు. బుధవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని మహేంద్ర ట్రాక్టర్ షోరూం, మెకానిక్ షాపులు, ఎలక్ట్రికల్ షాపుల్లో తిరుగుతూ బాలలను పనిలో చేర్చుకొవద్దని, వారితో పని చేయించడంనేరం అని, బాల కార్మికుల చట్టాల గురించి షాప్ యాజమాన్యం వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ-ములుగు

ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించి ములుగు జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు ఎఫ్ఏక్యూ నాన్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించి నాణ్య మైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు గాని బఫర్ గోదాములకు తరలించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల ప్రకారం లేని ధాన్యాన్ని కొనుగోలు చేసి అటు రైతులకు ఇటు మిల్లర్లకు ఇబ్బందులకు గురి చేస్తే ఆ కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, బఫర్ గోదాం ఇన్చార్జీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి దిగుమతి చేసుకోగలరని తెలిపారు. రైస్ మిల్లర్లు కానీ బఫర్ గోదాం ఇన్చార్జీలు కానీ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన నాన్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని ఎటువంటి తూకంలో కోత విదంచకుండా దిగుమతి విషయంలో రైతులకు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా తప్పనిసరిగా దించుకోవాలని సూచించారు.



## ప్రజలు భయాందోళన చెందొద్దు

### ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు

### దెయ్యాలు, భూతాలపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

దయ్యాలు, భూతాలు లేవని గ్రామ ప్రజల భయాందోళనలు చెంచెందొద్దదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మూ డో బుధవారం జరు గుతున్న ఉచిత వైద్య శిబిరం, వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను సందర్శించినారు. వైద్య శిబిరానికి వచ్చిన గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను అవగాహన కార్యక్రమాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య సమస్యలు ఉంటే శిబిరానికి వచ్చి బిపి షుగరు మలేరియా డెంగ్యూ లాంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. మూడవరోజు కూడా వైద్య బృందాలు గ్రామంలో పర్యటించి, వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ భూతాలు, దయ్యాలు లేవని గ్రామ ప్రజల భయాందోళనను తొలగించారు. వైద్య శిబిరంలో 145మందికి వైద్య సేవలు 32 మందికి రక్త నమూనాలు సేకరించినట్టు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ మరియు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్. రణధీర్, సైక్రియాటిస్ట్ డాక్టర్. నమ్రత, డాక్టర్. వైశాలి, డాక్టర్ నవ్య రాణి, ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, ఎంఎల్ హెచ్పిఎస్ నవ్య, దీపిక, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్వైజర్ దేవేందర్, నిర్మల మేరీ ,ఉమారాణి ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



**మంత్రి సీతక్కను మర్యాదపూర్వక కలిసిన డీఎంహెచ్ఓ**

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ దానసరి సీతక్కను డాక్టర్ ఎస్ గోపాల్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జంగాలపల్లి గ్రామస్తులు దయ్యాల భూతాల భయాందోళనకు గురవుతున్న దష్ట్యా ప్రస్తుత స్థితిగతులను వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించామని వరుసగా మూడు రోజులు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి రక్త నమూనాలు బిపి మధుమేహ పరీక్షలు చేశామని, వారికి మందుల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. దయ్యాలు, భూతాలపై అవగాహన కల్పిస్తూ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని డీఎంహెచ్ఓ తెలిపారు.

**జిల్లా ఆస్పత్రిలో డీఎంహెచ్ఓ సందర్శన**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ఆసుపత్రిలోని పాల్గేటివ్ వార్డు, సైకయాట్రిస్ట్ వార్డు, అసంక్రమక-వ్యాధుల క్లినిక్ , రేడియాలజీ హబ్, టీ-హబులను బుధవారం సందర్శించారు. సిబ్బందితో మాట్లాడుతూ మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని, రోగులను ఆప్యాయతతో పలకరిస్తూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వార్డులలోని రికార్డులను పరిశీలించినారు. టీ హబ్‌ను సందర్శించి సమయానికి రిపోర్ట్స్‌ను అందించాలని సిబ్బందికి తెలిపారు.


## జోనల్ క్రీడల్లో ములుగు బాలికల ప్రతిభ

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ములుగు

జోనల్ స్థాయి క్రీడలలో ములుగు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినులు పతకాల పంట పండించి, పలు క్రీడలలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ నెల 11నుండి 14 వరకు లక్షెట్టిపేటలో కాళేశ్వరం 10వ జోనల్ స్థాయి గురు కుల పాఠశాల క్రీడా పోటీలలో ములుగు సాంఘిక సంక్షేమ పాఠశాల బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, వివిధ క్రీడా అంశాలలో స్వర్ణ పతకాలు-8, రజత పతకాలు-2, కాంస్య పతకాలు-2 సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్,యు-19సంవత్సరాల్లో కబడ్డీలో రన్నరప్, చెస్ స్వర్ణం, యు-14లో టెన్నికైస్‌లో రన్నరప్‌గా నిలిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదబాయ్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు స్నేహభావం ఏర్పడుతుందని, క్రీడలలో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపాల్ నర్మదబాయ్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, పిడి త్రివేణి, పిఈటి శ్రీలత, సహకార బృందం అభినందించారు.



## బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండల బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కలుగూరి వెంకటయ్య మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యూత్ నాయకులు జక్కు రాకేష్, యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాబు, బీసీ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, దుర్గారావు, సూరిబాబు, రామూర్తి నారాయణ, సమ్మిరెడ్డి, పాల్గొన్నారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

## ములుగు - భూపాలపల్లి

గురువారం నవంబర్ 21, 2024 | www.navatelangana.com


## దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను చేపట్టాలి

### బీసి జెపసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**




తెలంగాణలో చేస్తున్న సమగ్ర కులగణను దేశవ్యాప్తంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టాలని బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవేందర్, ప్రముఖ న్యాయవాది అసైన్డు భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మాట్లాడుతూ డిసెంబర్ 9 ,10, 11లోబీసీ ఆజాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, తక్షణమే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను చేపట్టి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి ఆజాదిక పౌండేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, భుపాలపల్లి, ములుగు జిల్లాల సిపియుఎస్ ఐ కార్యదర్శి వావిలాల లక్ష్మణ్, హెచ్ ఆర్ ఎఫ్ జిల్లా అధ్యకుడు కర్నాటక సమ్మయ్య, బిసి ఆజాది పౌండేషన్ జిల్లా కార్యదర్శి నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ ఆహార పదార్థాలను అరికట్టాలి

### అదనపు జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ నవనిర్మాణసేన ఫిర్యాదు

**నవతెలంగాణ-ములుగు**

కల్తీ ఆహార పదార్థాల విషవలయంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలు నేడు చిక్కుకొని అనారోగ్యం పాలవుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఈ విషయంపై బుధవారం ములుగు జిల్లా రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ మహేందర్‌జీని తన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. పోడు రైతులకు బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వడం లేదని, రుణాలు ఇవ్వాలి అంటే కలెక్టర్ సంతకం కావాలని అంటున్నారని జిల్లా అదనపు కలెక్టర్‌కి వివరించారు. కల్తీ ఆహారపదార్థాలను కొంతమంది వ్యాపారులు కిరాణా షాప్‌ల్లో ప్రజలకు విక్రయిస్తున్న తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఏజెన్సీలో కరువయ్యాయని, మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆహార పదార్ధాలను కల్తీ చేస్తున్నారని వివరించామన్నారు. అదనపు జిల్లా కలెక్టర్ మహేందర్‌జీ స్పందిస్తూ బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణాలు ఇవ్వాలని ఆదేశిస్తామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులపైన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు మారుమూల ఏజెన్సీ మండలాలను తరుచూ తనిఖీలు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.



## మద్యం తాగి పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ**

ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు మద్యం తాగి పాఠశాలకు వస్తున్నారని, అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో కొండాయిా ఆశ్రమ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు మద్యం మత్తులో విద్యార్థులతో ఆడుతూ పాడుతూ ఉన్నారని, క్లాసుల్లో తరగతులను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో కూడా కొంతమంది ఉపాధ్యాయులు మద్యం తాగి పాఠశాలలకు రాకపోవడం, వచ్చినా విద్యార్థులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో 400మంది విద్యార్థులు ఉండగా కేవలం నాలుగు బాత్రూములు మాత్రమే ఉన్నాయని, దాంతో విద్యార్థులు కాలకత్యాలు తీర్చుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. అధికారులు విషయంపై స్పందించాలని సమస్యపై దృష్టి పెట్టాలని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ధనుష్, సాంబశివరావు స్వామి నితిన్ తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**నవతెలంగాణ-టేకుమట్ల**

మండల కేంద్రానికి చెందిన వేమ రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ నిరుపేదకుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల కోసం వంగ నరేష్ రూ. 2వేలు ఆర్థికసాయం సాయం అందజేశారు. ఆయన వెంట రేణుకుంట్ల శ్రీదర్, తుమ్మల నాగరాజు, తిప్పణవేణి నాగరాజు , ఎలవెని రాజు, చెట్టి రాజేందర్, తిప్పనవేని రాజయ్య, పెరుమండ్ల రాజు, తిప్పానవేని యుగేందర్ తదితరులు వున్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

### జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష

**నవతెలంగాణ-ములుగు**



బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని బాలలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలనీ జిల్లా సంక్షేమ అధికారిని కె శిరీష,ములుగు ఎంపీడిఓ రామకష్ణ సంయుక్తంగా తెలిపారు. ములుగు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష , ఎంపీడి ఓ రామకృష్ణ హాజరై మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారి శిరీష చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని,వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, వివిధ రంగాలలో పాల్గొని, విజేతగా నిలిచిన విద్యార్థులకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ద్వారా పురస్కారాలు అందుకున్నట్టు తెలిపారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగము జిల్లా, చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యం లో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించారు. బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో డీసిపియు సోషల్ వర్కర్ బి జ్యోతి, ఓఆర్ఓ రాజు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

### పెండింగ్ స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్

### కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**




పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు కళ్లకు గంతలు అట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బకాయిలను విడుదల చేస్తామని, విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7శాతం నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకు నవంబర్ నెలలో సెమిస్టర్ పరీక్షలు ఉన్నప్పటికీ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నిరవధికసమ్మెలతో విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలతో చర్చలు జరిపి బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధతం చేస్తామని ప్రవీణ్ జోసెఫ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జొన్నల శివ, పోతుల పవన్, సురేష్, ప్రశాంత్, నవీన్, కార్తీక్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

**నవతెలంగాణ-మహదేవపూర్**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ముద్దమల్ల భార్గవ్, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహదేవపూర్ మండల కన్వీనర్‌గా నీర్ల ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల్ కో కన్వీనర్లుగా మాదరి మధుకర్, కొత్తూరి రవి, పల్లె సంతోష్, రేవెల్లి రాజశేఖర్, బుర్రి రాకేష్‌లు మహదేవపూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్1,2024హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాలల సింహ గర్జనకు మహదేవపూర్ మండలం నుండి వేలాదిగా మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాలల సింహ గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్. బుర్రి శివరాజు. పీక కిరణ్. ఆర్ల కిరణ్ నాయకులు కందుల రాజయ్య అమురాజీ నాగరాజు, సల్లం పెదరాజు, అమురాజి సాగర్, అమురాజి శ్రీనివాస్, సల్లం వెంకటయ్య, సల్లం చిన్నరాజు, నీర్ల జీవన్, మంచినీళ్ళ రాజబాపు, గుర్రాల నాగరాజు, మాదరి రాజు, మాదరి రమేష్, కోడిపెల్లి రక్షిత్, పానిగంటి వెంకటేష్, నీర్ల లక్ష్మి రాజు, బోగే దేవరాజు, నీర్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**మల్హర్‌రావు** : భూపాలపల్లి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ముద్దమల్ల భార్గవ్, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్‌గా పసుల పోచయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు బుధవారం కొయ్యూరులో మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లో జరగబోయే మాలల సింహ గర్జనకు మండలం నుంచి వేలాదిగా మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాలల సింహ గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్. మండల రాహుల్.గడ్డం ముత్తయ్య, పీక కిరణ్. మాజీ జెడ్పిటిసి కొండా రాజమ్మ,వేల్పుల లచ్చయ్య, సుంకే వెంకన్న,వేల్పుల మహేందర్,మేకల రవి, నారా రాజేష్, కొండ సమ్మయ్య పాల్గొన్నారు.




## నారాయణరెడ్డి మాటల్లో వాస్తవం లేదు

### సువిద్య స్కూల్ కరెస్పాండెంట్ కొట్టి శ్రీశైలం

**నవ తెలంగాణ-మల్హర్‌రావు/కాటారం**

కాటారం మాజీ జెడ్పీటీసీ చల్లా నారాయణరెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని,తాను ఏమి మాట్లాడానో తెలియక తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని సువిద్య స్కూల్ కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం చల్లా నారాయణరెడ్డి ఓ ప్రైవేట్ యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ గతంలో పుట్ట మధుపై శ్రీధర్‌బాబు శ్రీనుబాబు హత్యకు కుట్ర చేశారని, దానికోసం సువిద్య స్కూల్ వ్యాన్ వాడుకున్నారని, దానిలో 40మందిని ఎక్కించానని అసత్యపు మాటలు మాట్లాడుతూ ఏదో పన్నాగం పన్ని కథ అల్లుతున్నాడని, దీంట్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన తీవ్రంగా ఖండించారు. తాను ఎప్పుడూ నారాయణరెడ్డికి గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ స్కూల్‌వ్యాన్ ఇవ్వలేదని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అవసరాలకు తన వ్యాను ఎన్నడూ వాడుకోలేదని ఆయన పేర్కొన్నారు. కేవలం వ్యక్తిగత కక్షతో తనపై నిరాధారోపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రతిష్ట, తన స్కూల్ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడుతూ తనను ఇబ్బందికు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్త ంచేశారు. ఈ విషయంలో నారాయణరెడ్డి తన మాటలు వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,లేకుంటో కోర్టులో పరువునష్టం దావేవేస్తానని హెచ్చరించారు.

## సర్వేలో ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

### పీఆర్టీయూ తెలంగాణ జిల్లా నాయకులు పసుల శంకర్ నేత

**నవతెలంగాణ-మహదేవపూర్**

ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో ఇతర ఉద్యోగులతో పాటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా పాల్గొని సర్వేను విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్నారని, ఒకపక్క పాఠశాల నిర్వహణ మరోపక్క సర్వే నిర్వహణ చేస్తున్నారని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా నాయకులు పసుల శంకర్ నేత అన్నారు.కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షులుఎల్కటి శరత్ ప్రధాన కార్యదర్శి అనిల్, అన్వర్, మల్లేశం, రాజకుమార్దే దేవేందర్ ముత్యం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com


## జేఏసీ ఉద్యమకారులను అన్నివిధాల ఆదుకోవాలి

**నవతెలంగాణ-జఫర్‌గడ్**



జఫర్‌గడ్ మండలాన్ని వరంగల్‌లో కలపాలని ఉద్యమం చేసిన ఉద్యమకారులను అన్ని విధాల ఆదుకోవాలని జఫర్గ గడ్ జేఏసీ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జేఏసీ కన్వీనర్ బానోత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో జేఏసి ఉద్యమకారుల సన్నాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు పలు తీర్మానాలు చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి జఫర్‌గడ్ మండలాన్ని హనుమకొండ కలపడం కోసం ఎమ్మెల్యే గారికి వినతిపత్రం ఇవ్వాలి. ఉద్యమకారులపై ఉన్న కేసులన్నీ కొట్టివేయాలని డిమాండ్ చేశారు. జఫర్గడ్ మండలాన్ని హన్మకొండ జిల్లాలో కలిపేలా ఎమ్మెల్యే, ఎంపీలపై ఒత్తిడి తేవాలని తెలియజేశారు.ఉద్యమకారులపై ఉన్న కేసులన్నీ తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నె బోయిన బిక్షపతి, రాపర్తి రాజు, సోమయ్య, కుల్ల మోహన్ రావు, పట్టపురి సదయ్య గౌడ్, సోమ నరసయ్య, కుక్కల సారంగం, కష్ణమూర్తి, జెట్టి రవి, ఇల్లందుల బాబు, కుక్కల ఎల్లయ్య, ధనలక్ష్మి, సోమక్క, కాట సుగుణమ్మ, నీలం కోరమ్మ, తాళ్ల పెల్లి కోరమ్మ, సముద్రాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

**నవతెలంగాణ-ఆత్మకూరు**

విద్యార్థుల్లో సైన్స్‌పట్ల ఆసక్తి, పరిశీలనా, సృజనాత్మక శక్తిని పెంపొందిం చడానికి, శాస్త్రీయదృక్పథాన్ని అలవరుస్తూ వారిలో దాగిఉన్నఅంతర్గత శక్తుల ను వెలికితీయడానికి జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో పాఠశాల విద్యా ర్థులకు 'చెకుముకి సైన్స్‌సంబరాలు' నిర్వహిస్తున్నదని రాష్ట్రపతి అవార్డు గ్రహీ త పరికిపండ్ల వేణు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఈనెల21న గురువారం నాడు జిల్లాలోని అన్ని మం డల కేంద్రాల్లో జరుగుతున్న మండలస్థాయి చెకుముకి పోటీల్లో విద్యార్థులు భాగస్వాములయ్యేలా హెచ్‌ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. మండల స్థాయిలో ప్రథమబహుమతి పొందిన విద్యార్థులకు నవంబ ర్ 28న ఉనికిచర్ల శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో జరిగే జిల్లా స్థాయిలో పోటీలకు హాజరు కావాలన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలుర హక్కుల దినోత్సవం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ప్రపంచ బాలుర హక్కుల దినోత్సవం పలు సేవా కార్యక్రమంలు చేశా రు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ శాయంపేట ప్రభుత్వ ప్రాథమి క పాఠశాలలో ప్రపంచ బాలుర హక్కుల దినోత్సవం ఘనంగా జరుపుకోవ డం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఆహ్వానాన్ని మన్నించి జగమెరిగిన సత్యం సినిమాలో నటించిన బాల నటి ఆదిరెడ్డి వారి కుటుంబీకులు కవితా రెడ్డి వారికి కలసిన దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు శ్రీలత రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

హసన్ పర్తి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఏడీ అశోక్ తెలిపారు. హసన్ పర్తి,పెంబర్తి, గంటూర్ పల్లి, సీతంపేట గ్రామాలలో సిబ్బంది విద్యుత్ నిర్మాణ పనులను చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో మూడు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న దష్ట్యా, ఆ గ్రామాల వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీ అశోక్ కోరారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

మండలం లోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం త్రైతాయుగంలో శ్రీ సీత శ్రీరాముడు అరణ్యావాస సమయంలో వీరాచల కొండపై స్వయంభుగా కొలువైన శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం సీతారాముల కళ్యాణం వైభోపేతంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘము లింగాల గణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాధ వితరణ కార్యక్రమం, మంచినీటి వసతి ఏర్పాటు. ఈ కార్యక్రమంలో దాదాపు 2500 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని సహకరించిన దాతలు, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు దారం అశోక్ , ప్రధాన కార్యదర్శి రాములు , కోశాధికారి బేలిదే శ్రీధర్ , మొదటి కార్యదర్శి గోడిశాల శివరామకష్ణ , వాసవి క్లబ్ సభ్యులు దేవునూరి రమణ , అనంతరాములు ,గాదే రమేష్ ,గాదే విద్యాసాగర్ ,గాదె శంకర్ లింగం , కటకం రమేష్ , దారం రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారత అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనపరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కషిచేసిన వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ యేట అందించే రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డ్, 2024 కొరకు అసక్తి గల దివ్యాంగ వ్యక్తుల నుండి, దివ్యాంగుల కొరకు పని చేస్తున్న వివిధ సంస్థల నుండి క్రింద తెలిపిన విధంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పైన తెలుపబడిన దివ్యాంగ వ్యక్తులలో రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన వారికి రాష్ట్రీయ దివ్యాంగు సాదికారత అవార్డ్ ను అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో సత్కరిస్తారని ఆమె వివరించారు. ఆసక్తి, అర్హత గల దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమం కోసం కషి చేస్తున్న వ్యక్తులు 29-11- 2024 లోపు జిల్లా సంక్షేమ అధికారి మహిళ, పిల్లల, దివ్యాంగుల, వయోవద్ధుల శాఖ జనగామలో దరఖాస్తులు సమర్పించాలని నమూనా, ఇతర వివరాలకు **www.wdsc.telangana.gov.in** లలో సంప్రదించాలని కోరారు.

## కనీస వేతనం రూ.26వేలు అందించాలి : రైతు సంఘం




**నవతెలంగాణ-బచ్చన్నపేట**

రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా బుధవారం సంయుక్త కిసాన్‌మోర్చా జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిలభారత కమిటీల పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ ఎలొసి ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మి క సంఘం మండల కార్యదర్శి అన్నబోయిన రాజు తాడెం రాములు గారలు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిల భారత కమిటీ లో పిలుపులో భాగంగా అన్ని పంటల ఉత్పత్తులకు ఖర్చు కింద 50సి 2050 కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని చట్టబద్ధ కొనుగోలు హామీ నివ్వాలని కార్మికులకు లేబర్ 4 కోడ్స్ ను రద్దు చేయాలని కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని కనీస వేతనం నెలకి 26,000 పెన్షన్ 10000 అందరికీ ఇవ్వాలి అని ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేట్కరణ ఆపాలని రక్షణ రైల్వే ఆరోగ్యం గహాలకు ఉచిత విద్యుత్ 3 00 యూనిట్స్ గహాలకు ఉచితంగా ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పని దినాలను పెంచి రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఉపాధిహామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని రైతులకు రైతు భరోసా వానాకాలం యాసంగి పంటలకు ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆ విధంగా పంటల బోనస్ ను ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి వారికి అన్ని పథకాలు వర్తింప చేసేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంటల బీమా పథకం అమలు చేయాలని అధిక ధరలను తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని మహిళా సాధికారతకు పెంపొందించాలి, మహిళలు చిన్న పిల్లలు దళితులు గిరిజనులు మైనార్టీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని వీటన్నింటిని సత్వరమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం అందించే విధంగా న్యాయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గుండా రవి ముచ్చనపల్లి కుమార్ రావు రూపుల నాగరాజు జేరిపోతుల ఇంద్ర సునీత ఎల్లమ్మ లక్ష్మి శోభ ప్రేమలత చంద్రమ్మ గౌరమ్మ బాలయ్య వినోద హరిస్వర్ణ ఉపేంద్రలు పాల్గొన్నారు.

## వ్యాధుల నుండి పశువులను కాపాడుకోవాలి

**నవతెలంగాణ-పాలకుర్తి**

వ్యాధుల బారి నుండి పశువులను, పాడి గేదెలను కాపాడుకోవాలని మండల పశువైద్యాధికారి దేవి రెడ్డి అశోక్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అయ్యంగారి పల్లిలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అశోక్ రెడ్డి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణపై రైతులందరూ పశువులకు టీకాలు ఇప్పించాలని సూచించారు. గర్భకోశ వ్యాధుల నివారణకు వైద్యులను సంప్రదించాలన్నారు. ఉచిత పశు వైద్య శిబిరంలో జేవివో శివప్రసాద్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఏ.వెంకటయ్యపశువైద్య సిబ్బంది పాషా , గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

**లింగాలగణపురం** : మండలం నేలపోగుల గ్రామంలో జిల్లా పశు గణాభివద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా , పశుసంవర్ధక శాఖ మలకావాలని వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ ఏ జయపాల్ రెడ్డి ,గోపాలమిత్రులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం, మాస్టర్ ప్లాన్ సక్సెస్ - చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

వరంగల్ కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ ముఖ్యమైన మాస్టర్ ప్లాన్ 2041, కాళోజి కళాక్షేత్రం పూర్తి అయిన సందర్భంగా బుధవారం కుడా కాన్ఫెరెన్స్ హాల్ లో కార్యాలయ సిబ్బందితో సక్సెస్ మీట్ ను నిర్వహించారు. ఎంతో ప్రతిష్టత్మాకమైన కాళోజి కళాక్షేత్రం వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041లు పూర్తి అయిన సందర్భంగా అందరి సమీక్షి విజయంగా కేక్ కట్ చేసిన కుడా చైర్మన్. వైస్ చైర్మన్ అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ మనందరి సమిష్టి కషితో పని చేయటం వలనే కళాక్షేత్రం, మాస్టర్ ప్లాన్ లను పూర్తి చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, ముమ్ముందు ఇలానే కష్టపడి పని చేసి ఇతర ప్రాజెక్టు లను పూర్తి చేసుకోవాలని కార్యాలయం సిబ్బందిని కోరారు. కుడా అభివద్దే అన్ని నియోజకవర్గాల అభివద్ధి కాబట్టి చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందిని కోరారు. చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే కార్యక్రమంలో పివో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, సెక్రటరీ మురళీధర్ రావు పాల్గొన్నారు.

## మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి

### టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు

**నవతెలంగాణ-జనగామ**



కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర రావు డిమాండ్ చేశారు. మినిమం టైం స్కేల్ అమలు, కార్యాచరణ కొరకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు జిల్లా నుండి ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ చెప్పినప్పటికీ పాలకులు చాలీ చాలని వేతనాలతో కేజీబీవీ యుఆర్‌ఎస్ ఉద్యోగుల శ్రమదోపిడిని చేస్తుందన్నారు. వారికి మినిమం టైం స్కేల్ మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఏదో ఒక రోజు తమకు మంచిరోజులు రాకపోతాయా, వేతనాలు పెరగకపోతాయా అని దశాబ్దం కి పైగా పనిచేస్తూ ఉన్నారన్నారు. ఒక వైపు విద్యాబోధన చేస్తూ ,విద్యార్థుల బాగోగులు చూసుకుంటూ వార్డెన్ లేకున్నా ఆ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నా గొర్రె తోక బెత్తెడు చందాన వేతనాలు అరకొర పెంచుతూ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందన్నారు. ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి వేతనాలు అందించాలని ,వార్డెన్ పోస్ట్ లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు జెండా ఊపి వాహనాలలో సదస్సు కు పంపించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ, యు ఆర్ ఎస్ బాధ్యులు చైతన్య ,రజని, ,శ్రీనివాస్ నేతత్వంలో 20 ఉద్యోగులు తరలివెళ్లారు.

## డాక్టర్ జయంతికి టీజీ సెట్‌లో 9వ ర్యాంకు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

అసిస్టెంట్ ప్రొఫెసర్,లెక్చరర్ ఉద్యోగాలకు అవసరమైన తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష టీజీ సెట్ 2024 ఫలితాలో డాక్టర్ జయంతి కి హిందీ సబ్జెక్టులో రాష్ట్రస్థాయి 9వర్యాంకు సాధించినందుకు ఆర్ట్స్ కళాశాల, సి.కె.ఎం కళాశాల వాగ్దేవి కాలేజీ అధ్యాపకులు అభినందనలు తెలియజేయడం జరిగింది. గతంలో వాగ్దేవి కళాశాలలో హిందీ అధ్యాపకులుగా పనిచేశారు ప్రస్తుతానికి సికేఎం కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారు డాక్టర్ జయంతి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ 2022 లో ఆచార్య సిహెచ్ సంజీవ పర్యవేక్షణలో పూర్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com



## లగచర్లలో మంటపెట్టి మానుకోటలో ధర్నా

### శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్



లగచర్లలో మంటపెట్టి మానుకోటలో ధర్నా చేయడమేమిటని కేటీఆర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రశ్నించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ తలపెట్టిన ధర్నా స్థలంలో పాత్రికేయులతో మాట్లాడారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా అవాస్తవాలతో ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వంపై ఉసిగొల్పి బురదజల్లే కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. అందులో భాగంగా లగచర్లలో ఫార్మా బాధితుల ముసుగులో బీఆర్ఎస్ శ్రేణులు కలెక్టర్ పై దాడి చేసి అమాయక గిరిజన ప్రజలను జైళ్ళ పాలుచేశారన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పెట్టింది పేరైన బీఆర్ఎస్ ఉద్యమాలగడ్డ మానుకోట గడ్డపై ధర్నా తలపెట్టడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ శ్రేణులు వాస్తవాలు గ్రహించి మసలుకోవాలని లేకుంటే ప్రతిపక్ష స్థానం కూడా గల్లంతయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, గుంజె హన్మంతు, మోతీలాల్ నాయక్, ఆల్వాల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చడంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని రేపోణి, కుమ్మరికుంట్ల గ్రామలలో బుధవారం వ్యవసాయ అధికారి వాహిని రైతులకు వరి కొయ్యలు కాలబెట్టడం వలన కలిగె నష్టాల పై అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాలపెట్టడం వలన సారవంతమైన నేల నిస్సారవంతంగా అవుతుందని, భూమిలో సహజ సిద్ధంగా ఉండే నత్రజని భాస్వరం వంటి విలువైన పోషకాలు నష్టపోతారన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్, రైతులు సాధు లింగారెడ్డి, మెంచు యాకన్నా, ఏళ్ళు వెంకన్న, దామోదర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి బృందం



నవతెలంగాణ-గూడూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి కిసాన్ మోర్చా గూడూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సందర్శించారు. బిజెపి కిసాన్ మోర్చా గూడూరు మండల అధ్యక్షులు వడ్లకొండ యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన మల్లేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ లు మాట్లాడుతూ ప్రతి గింజకు కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని, రైతుల ఆదాయం రెట్టింపు కావడమే నరేంద్ర మోడీ లక్ష్యమన్నారు . ఈకార్యక్రమంలో చల్పూరి శ్రీశైలం, రాసమల్ల వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, అరవింద్, శ్రీధర్, సంపత్, అనిల్, రాజు, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కొరకే బిజెపి రాత్రి బస

### ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి దళిత రత్న కోండ్ర ఎల్లయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజకీయ లబ్ధి కోసమే బిజెపి పార్టీ మూసి పరివార ప్రాంతంలో రాత్రి బస ఏర్పాటు చేస్తుందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ నేతలు చేపడుతున్న మూసి పరివాహక ప్రాంతాల్లో బసచేయడం ఆ ప్రాంత ప్రజలను మోసగించినట్టేనని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కాకుండా కేవలం రాజకీయ లబ్ధి కొరకు బస కార్యక్రమం చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్.రాధ, ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, నాయకులు దేవి ఉపేందర్, దర్మారపు ఎలేందర్, కందుకూరి వీరన్న, కాగితాల జ్యోతి, శ్రీదేవి, శిరీష, వెంకటమ్మ, నాగరాజు, భీమ్ సాగర్, విశ్వనాథం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయాలి

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



సమాజంలో ఎవరికైనా రెండు వారాలు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్షలు చేయించాలని పాజిటివ్ వచ్చినట్లయితే టీబీ మందులను అందించాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డే బోయిన శ్రీనివాస్ తెలిపారు బుధవారం ఆయన మహబూబాబాద్ లోని బస్తీ దావజీవశ్రీ సిగ్నల్ కాలనీ యూపీఎస్‌సీని పర్యవేక్షించిన సందర్భంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ టీబీ రోజు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు.

# నేటి బీఆర్ఎస్ ధర్నాపై అనుమానాలు

### మహా ధర్నాకు అనుమతి నిరాకరణ
### కేటీఆర్ రాక ప్రశ్నార్థకం..
### అనుమతి నిరాకరించిన పోలీస్
### నిరసనగా ధర్నా చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-మహబూబాబాద్



లగచర్ల ఘటనకు నిరసనగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ప్రశ్నార్థకంగా మారింది. ఈ మహా ధర్నాకు కేటీఆర్ వస్తాడని టిఆర్ఎస్ నేతలు చేసిన ప్రకటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శాంతిభద్రతల పరిస్థితుల నేపథ్యంలో కేటీఆర్ రాకకు మహాధర్నాకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. గిరిజనులు అధికంగా ఉన్న మహబూబాబాద్ ప్రాంతంలో ధర్నా చేపట్టి రాజకీయంగా చర్చ చేయాలని భావించిన బీఆర్ఎస్ కు ఎదురు దెబ్బ తగిలింది. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు అనుమతి నిరాకరించడంతో బిఆర్ఎస్ నాయకులు ఖంగుతిన్నారు. కేటీఆర్ రాకకు మహాధర్నకు పోలీసులు ఎలాగైనా పర్మిషన్ ఇస్తారని, ఇవ్వక తప్పదని బిఆర్ఎస్ నాయకులు నమ్మకంతో ఉన్నారు. శాంతిభద్రతల పరిస్థితుల నేపథ్యంలో ధర్నాకు అనుమతి నిరాకరించడంతో టిఆర్ఎస్ నాయకులు అయోమయంలో పడిపోయారు బుధవారం రాత్రి తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహబూబాబాద్‌లో ఎలాగైనా కేటీఆర్ సభ పెట్టాలని, కోల్పోయిన తమ ప్రభావాన్ని దక్కించుకోవాలని బీఆర్ఎస్ చేసిన ఎత్తుగడలు వైఫల్యం చెందాయి. ధర్నాకు అనుమతులు ఇవ్వకపోవడంతో గులాబీలు ఆగ్రహంతో రోడ్డున పడ్డారు. తహసీల్దార్ కార్యా లయం సెంటర్‌లో రాత్రి 8.30 గంటలకు ధర్నా నిర్వహించారు. శాంతి భద్రతలు పరిరక్షణ కోసం టిఆర్ఎస్ ధర్నాను విఫలం చేసినట్లు తెలుస్తుంది.

# పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి

### ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్

నవతెలంగాణ -మరిపెడ

పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి అని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొని మాట్లాడారు. గత 1995 సంవత్సరంలో 30మంది మహిళ సభ్యులతో పొదుపు సంఘాలుగా ఏర్పడిందని తెలిపారు. తర్వాత అంచలంచెలుగా ఎదిగి 30 కో ఆపరేటివ్ సొసైటీలతో సంఘం బలపడిందన్నారు. సొసైటీ లీడర్లు, సభ్యుల సహకారంతో ఎనమిది బ్యాంక్‌ల నుండి రూ.కోట్లాది రుణసాయం అందిందన్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అర్థిక అభివృద్ధి చెందడానికి ప్రగతి సేవాసమితి చేసిన సేవలు దోహద పడ్డాయన్నారు. ఇప్పటికైనా ప్రతి ఇంట్లో ఉన్నసభ్యులందరు వయసు, లింగ బేధం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగాల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో-ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, నెల్లికుదురు మండల కో-ఆర్డినేటర్ చెడు పాక వెంకన్న, చిన్నగూడూరు మండల కో-ఆర్డినేటర్ ఆలేటి వంశీ, అబ్బాయిపాలెం కో-ఆర్డినేటర్ జినక సువార్త, మరిపెడ టౌన్ కో-ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య, తానంచర్ల కో-ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో- ఆర్డినేటర్ బందు పరశురాములు, గాలివారిగూడెం కో-ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, గిరిపురం కో-ఆర్డినేటర్ పెద్దబోయిన




కుమారస్వామి, అమతండా కో-ఆర్డినేటర్ ఏడెల్లి సునీత, వీరారం కో- ఆర్డినేటర్ మామిడాల వెంకన్న, విస్సంపల్లి కో-ఆర్డినేటర్ శాగంటి చైతన్య, జయ్యారం కో- ఆర్డినేటర్ బర్పటి రాధ, కందికొండ కో-ఆర్డినేటర్ కొర్నీ జ్యోతి, మోదుగులగూడెం కో-ఆర్డినేటర్ కందిపాటి కరుణాకర్, ఎడ్జర్ల కో-ఆర్డినేటర్ గోపి రమేష్, మల్లెపంగు విజయ్, మదనతుర్తి కో-ఆర్డినేటర్ ఎల్. సుమలత, నర్సింహులపేట కో-ఆర్డినేటర్ కొమిరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బావుసింగ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ, బంజారా తండా గ్రామానికి చెందిన బానోత్ బావుసింగ్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోగా బుధవారం వారి కుటుంబాన్ని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పరామర్శించి వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ ఇంచార్జ్ గుగులోత్ కిషన్ నాయక్, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు, బోడ రమేష్, వెంకన్న, తొట్టి కృష్ణ, బానోత్ పవన్, బోడ కిషన్ నాయక్, గుగులోత్ దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ మలోతు కవిత పరామర్శ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి సూరయ్య కుటుంబ సభ్యులను మహబూబాబాద్ మాజీ ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత స్థానికుల ద్వారా విషయం తెలుసుకొని బుధవారం మధ్యాహ్నం సూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, టౌన్ కార్యదర్శి గండు నాగన్న, జాటోత్ హరిచంద్, మలిశెట్టి రవి, గుండ్రపల్లి దేవేందర్, మంగ్య నాయక్, వేముల శ్రీనివాస్, గాడుదుల రాజన్న, శోభన్, మనోజ్, కృష్ణ, మహేందర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్మశానవాటికలో అఘోరి హల్‌చల్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రంగశాయిపేట, బెస్తం చెరువు స్మశానవాటికలో బుధవారం రాత్రి మహిళా అఘోరీ శవాన్ని దహనం చేసిన చోట కోడిని బలిఇచ్చి పూజలు చేయడం సంచలనంగా మారింది. త్రిశూలాల మధ్య పూజలు చేస్తున్న మహిళ అఘోరీని చూడడానికి ప్రజలు తరలివస్తున్నారు. స్మశానవాటికలో అఘోరి పూజలు చేయడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా మహిళా అఘోరి ప్రవర్తన రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం విధితమే. తాజాగా వరంగల్ బెస్తం చెరువు స్మశానవాటికలో అఘోరి ప్రత్యక్షమవడం సంచనంగా మారింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం లోని అమీనాబాద్ సొసైటి పరిధిలోనిబోజెర్యు గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మురహరి రవి ప్రారంభించారు. ఈసందర్బంగా సంఘ చైర్మన్ మురహరి రవి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన విధంగా కొనుగోలు కేంద్రంలో అమ్మితే ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ వర్తిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, ముసుగు ఐలయ్య, గడల స్వరూప మల్లయ్య సిఈఓ పులి రమేష్, అశోక్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
### ఎస్సై చందర్



నవతెలంగాణ- వర్ధన్నపేట

వర్ధన్నపేట పుస్కోస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో 27వ వార్షిక క్రీడా పోటీలు గత మూడు రోజులుగా జరిగాయి. బుధవారం క్రీడలకు ముగింపు సందర్బంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎస్సై చందర్ హాజరై మాట్లాడారు విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. ఈసందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ మేరీ అంటోని మాట్లాడుతూ శారీర ధారుఢ్యానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వివిధ క్రీడలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు. బహుమతులను ఎస్ఐ చందర్ పాఠశాల ప్రిన్సిపల్ మేరీ అంటోనీ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డైసీమాల, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ అంటోనీ, సిస్టర్స్ జెనీఫర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్




## కాకిరాల దుర్గ భవానికి ఇండియా ఎక్సలెన్స్ పురస్కారం ప్రధానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కాకిరాల దుర్గాభవాని ప్రతిష్టాత్మక ఇండియా ఎక్సలెన్స్ పురస్కారం అందుకున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి ఇండియా ఎక్సలెన్స్ అవార్డులను తాజాగా హైదరాబాదులో ప్రధానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న కత్రిమ మేథ (ఏఐ)పై విస్తృత పరిశోధనలు నిర్వహించిన మండలవాసి దుర్గ భవాని పరిశోధనలను గుర్తించిన ఇండియా ఎక్సలెన్స్ అవార్డ్స్ కమిటీ-2024లో ఉత్తమ పరిశోధకురాలుగా గుర్తించి పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈపురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, రానున్న రోజుల్లో కృత్రిమ మేధ (ఏఐ) ప్రాధాన్యతను తెలిపేలా పరిశోధనలు నిర్వహించేందుకు ఈపురస్కారం దోహదపడుతుందని ఆమె తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలి
### గుండెపుడి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి

నవతెలంగాణ -మరిపెడ



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ప్రతి రైతు పొందాలని మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం కృషి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, ఏపిఎం బానోతు రాములుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూరబోయిన ఉప్పలయ్య, రేఖ శ్రీనివాస్, బోడపట్ల రవి, పెద్దపులి శ్రీను, నరేష్, అశోక్, మల్లయ్య, లింగన్న, నాగచారీ, లక్ష్మయ్య, భాషిపంగు శ్రీను, అధ్యక్షురాలు బారి మంజు, సభ్యులు సంధ్య, సెంటర్ ఇన్‌ఛార్జ్ ఓర సైదమ్మ, ఆపరేటర్ అమీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం అర్పనపెల్లి గ్రామంలో జిల్లా పశు గణా భివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈశిబిరానికి స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈశిబిరానికి స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, ఇనుగుర్తి పశువైద్య అధికారి డాక్టర్ రవీందర్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 136పశువులు 69ఎద్దులకు, 53దూడలకు నట్టల నివారణ మందులు, 8 గేదేలకు కృత్రిమ గర్భధారణ, 4గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారన్నారు. ఈశిబిరంలో గోపాలమిత్ర ఏరియా సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు సుధాకర్, సుభాని, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్
### సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం..

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని మంగ్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదులగడ్డ తండాలో బుధవారం సీడీఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజన తండాకు రోడ్డు సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో తండా గ్రామపార్టీ అధ్యక్షుడు నేతావత్ రమేష్, యూత్ అధ్యక్షుడు ధరావత్ సంతోష్, మాజీ ఉపసర్పంచ్ భీకు, రాజేందర్, లక్ష్మణ్, భాష, ధరావత్ రాందస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తులు గణం... సరైన ఆహారమే గగనం..!

### ఈట్ రైట్ ఫుడ్ సర్వేలో వెల్లడి
### సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్
### జాతీయ సదస్సులో శ్రవణ్‌కు అభినందనలు

నవతెలంగాణ-నెక్కొండ




ఆహార ఉత్పత్తులలో మన దేశం గణనీయమైన పురోగతి సాధిస్తున్నప్పటికీ వివిధ వర్గాలకు కల్తీ లేని, ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం మాత్రం గగనంగానే ఉందని కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఆధ్వర్యంలో సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్‌తో కలిసి అక్టోబర్ 14 నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో వివిధ ప్రాంతాల్లో 'ఈట్ రైట్ ఫుడ్' అనే అంశంపై నిర్వహించిన సర్వే రిపోర్టును జాతీయ వినియోగదారుల సదస్సులో సమర్పించి మాట్లాడారు. బుధవారం సర్వే రిపోర్ట్ లోని అంశాలను నెక్కొండలో స్థానిక పాత్రికేయులకు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న వ్యవసాయ విధానాలతో ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు ఇప్పటికీ ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం లేదన్నారు. మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదన్నారు. ఈకారణంతో ఏడాదికి ఎంతమంది చనిపోతున్నారంటే ఆహార రంగంలో దేశం పురోగమిస్తోందని, అయితే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదని పలు గణాంకాల ద్వారా తెలుస్తోందన్నారు. మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదని, ఈకారణంతో ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు, కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన అనంతరం ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపించిదని, పేద దేశాలు మరింత పేద దేశాలుగా మారిపోయాయన్నారు. మొత్తం ప్రపంచ జనాభాలో 42 శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని, ఇక భారతదేశంలో అయితే 71శాతం మంది ప్రజలకు సరైన పోషకాహారం లభించడం లేదని తెలుస్తోందన్నారు. ఫలితంగా మధుమేహం, శ్వాసకోశ వ్యాధి, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ఆహార-ప్రమాద సంబంధిత వ్యాధులతో ఏటా 1.7 మిలియన్ల మంది మరణిస్తున్నారన్నారు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్' నివేదిక ప్రకారం, ఆహారంలో పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఆరోగ్యకరంగా లేకపోవడంతో పాటు ప్రాసెస్ చేసిన మాంసం, ఎర్ర మాంసం, చక్కెర పానీయాలు అధికంగా ఉండటం వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఒక వ్యక్తి తక్కువ బరువు లేదా అధిక బరువు కలిగి ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారం లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణంగా మారుతోందని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈనివేదిక ప్రకారం, ఆహార వ్యవస్థలు, పద్ధతులు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు, పాల ఉత్పత్తి ధాన్యాల ఉత్పత్తిలో నీరు, నత్రజని, భాస్వరం ఎక్కువగా ఉపయోగించ బడుతున్నాయన్నారు. గత సంవత్సరం వినియోగదారుల ఆహార ధరల సూచిక 327 శాతం పెరుగుదలను నమోదు చేయగా, వినియోగదారుల ధరల ఇండెక్స్ 84శాతం పెరిగిందని సీఎస్ఈ అనుబంధంగా ఉన్న పర్యావరణవేత్త రిచర్డ్ మోహపాత్ర ప్రకటించడం రోజు రోజుకీ తినే ఆహారపదార్థాల పెరుగుదల భారీ నుంచి అతిభారీగా పెరుగుదల తీవ్రతను చాటుతోందన్నారు. మనం తినే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదన్నారు. దేశంలో పోషకాహార లోపం తీవ్ర స్థాయిలో ఉందని, దీని వలన మన దేశంలో దాదాపు మూడొంతుల మందికి సరైన పోషకారం లేదని ఫలితంగా ఆహార సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య క్రమేపి పెరుగుతుందన్నారు. ఏటా 17 లక్షల మంది మరణిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగబద్ధంగా వినియోగదారులకు సంక్రమించిన ఎనిమిది రకాల హక్కులలో సరైన ఆహారం పొందే హక్కు కూడా ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు, వినియోగదారుల సంఘాలు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పని చేయాలన్నారు. ఆహార కల్తీ నిరోధక చట్టంలో మరిన్ని సవరణలు రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ నివేదిక సమర్పించారు. ఈ సందర్బంగా సీసీఐ జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణీలు శ్రవణ్ కుమార్ కు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
### మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జనరల్ ఫండ్, సీఎంఏ, తదితర పథకాల కింద అభివృద్ధి పనుల పురోగతిని మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్బంగా మేయర్ మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి నగర పర్యటనలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 4170 కోట్లు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు రూ.187 కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి హామీ నిధులు (సీఎంఏ), పట్టణ ప్రగతి, జీఓ 65కు సంబంధించి గతంలో నిధులు విడుదల చేయక పోవడం వల్ల అట్టి పనులు మధ్యలో నిలిచిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున, అట్టి పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, సంతోష్ బాబు, డీఈలు సారంగం, రవికిరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో కిరణ్ కుమార్

నవతెలంగాణ-ఖానాపురం



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలని తహసిల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరి కోత యంత్రాల యజమానులు, డ్రైవర్లు వరి కోత సమయంలో ప్రభుత్వ నియమాలు పాటించి వరి కోతలు చేపట్టాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని శుభ్రపరచి, తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తాయని ఈసందర్బంగా రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆశాదీప్, మండల వ్యవసాయ శాఖ భోగ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జంపన్న, కానిస్టేబుల్ సీతారామరాజు తో పాటు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి
### డాక్టర్ జ్యోతి

నవతెలంగాణ-ఖానాపురం



చలికాలంలో విస్తరించే వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ జ్యోతి అన్నారు. ఈ సందర్బంగా బుధరావుపేట గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి సాధారణ ఎలర్జీ, స్కిన్, జలుబు, దగ్గు, స్కేబిస్ , చెవి సమస్యలు లాంటి వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. జలుబు,దగ్గు, ఫ్లూ, స్కిన్ కేర్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. చేతులు కాళ్లు పొడిబారకుండా కొబ్బరి నూనె, మాయిశ్చరైజేషన్ క్రీమ్స్ గాని వాడాలని, వెచ్చని దుస్తులు ధరించాలన్నారు. తడి దుస్తులు ధరించడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## ముదిరాజ్‌లను బీసీ-ఎలోకి మార్చాలి

నవతెలంగాణ- పర్వతగిరి

ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బీసీ-ఎలోకి మార్చాలని ముదిరాజ్‌ల సంఘం వరంగల్ జిల్లా డైరెక్టర్లు అల్లాడి నరసయ్య, పిట్టల రాజులు అన్నారు. మండల కేంద్రం లో బుధవారం నవంబర్ 21న ప్రపంచం మత్స్యకారుల దినోత్సవం సందర్బంగా, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ దశాబ్ద ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు కొత్తూరి రామ్మోహన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఎగురవేసి విజయవంతం చేయాలన్నారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బీసీ-ఎ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి మండల ముదిరాజ్‌లు నీరటి వెంకన్న, అల్లాడి ఎల్లస్వామి, గుర్రం యాదగిరి, ధోని వెంకన్న, రాజు, పురుషోత్తం, వెంకన్న, ముదిరాజ్ సంఘం మండల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## బాలల అక్రమ రవాణపై అప్రమత్తంగా ఉండాలి
### సీఐ వెంకన్న

నవతెలంగాణ-కాశిబుగ్గ

బాలల అక్రమ రవాణా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ వెంకన్న అన్నారు. మానవహక్కుల వారోత్సవ ముగింపు సందర్బంగా బుధవారం దేశాయిపేటలో మాస్టర్ మైండ్ స్కూల్‌లో సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచితవ్యవక్తులు అనుమానాస్పద వ్యక్తులు కనబడితే ముందుగా తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో సేవ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్, వ్యవస్థాపకుడు జూపాక రత్న, ప్రణయ్ కోశాధికారి దూలం సందీప్, మై ఛాయిస్ ఫౌండేషన్ నిర్వహకులు మౌనిక చిరంజీవి, సీఆర్ఎఫ్ కో-ఆర్డినేటర్ పి.సురేందర్, సంతోష్, శిరీష ప్రశాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ మాంకాళి సుగుణాకర్, డైరెక్టర్ చిన్నారెడ్డి తదితర స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఇక్బాల్ కు సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ మండల తహసీల్దార్ ఇక్బాల్‌ను బుధవారం నగరంలోని గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోహన్ రెడ్డిలు మర్యాదపూర్వ కలిసి సన్మానించారు. ఈ సందర్బంగా వారు గోవిందరాజస్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వేనెంబర్ 15/2 లో 5 ఎకరాల 25 గుంటల భూమిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలపై వినతిపత్రం సమర్పించగా అందుకు స్పందించిన తహసిల్దార్ ఇక్బాల్ సర్వే ఆధారంగా అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలి
### ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

గత కొద్ది రోజులుగా జరుగుతున్న కుల గణన సమగ్ర సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సంబంధిత ఎన్యుమారేటర్లకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని జమాల్‌పురం, కల్లెడ, బూరుగుమల్ల, మంగ్యా తండా, వాల్య తండాలలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన సర్వే తీరును పరిశీలించి రెండు రోజులలో పూర్తి చేయవలసిందిగా ఆదేశాలిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



## చలికాలం ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి
### డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు
### ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-రాయపర్తి



చలికాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వరంగల్ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. బుధవారం మం డల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, పెర్కవేడు, మైలారం గ్రామాల్లో ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణంగా చలికాలంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు, న్యూమోనియా, దగ్గు, జ్వరము, ముక్కు కారడం, అస్తమ సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని,. ప్రజలు తగు జాగ్రత్తలు పాటించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో తగు చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పశుగ్రాసం దగ్ధం
### రూ.35 వేలకు పైగా నష్టం..

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చౌటపల్లి లో రైతు నీలం వెంకయ్య కు చెందిన పశు గ్రాసం బుధవారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని పూర్తిగా కాలి పోయింది. పశువుల మేత కోసం నిల్వ ఉంచిన పశు గ్రాసం దగ్ధమైందని, సుమారు రూ.35 వేలకు పైగా నష్టం జరిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని వెంకయ్య విజ్ఞప్తి చేశారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి..

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెంకు చెందిన నాంపల్లి యాదమ్మ 45 వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈనెల 6 తేదీన ఇల్లంద క్రాస్ రోడ్ వద్ద ఆటో ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఇల్లంద రామోజీకుమార్ గూడెం తండ క్రాస్ వద్ద ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై వెళుతున్న మహిళను వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు వెళు న్న ఆటోఢీ కొట్టింది. ప్రమాదంలో గాయాలైన యాదమ్మ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్సై చందర్ తెలిపారు మృతురాలికి భర్త వెంకన్న ముగ్గురు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## నేడు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలు

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలు ఈనెల 21న నెక్కొండలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్లు జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్‌లు తెలిపారు. నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఈపోటీలు జరుగుతాయన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులతో కూడిన బృందం ఈమండల స్థాయి పోటీల్లో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, మండల విద్యాధికారి రత్నమాల, మండల నోడల్ అధికారి రవికుమార్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావులు ఈకార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరవుతారన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులతో పాటుగా గైడ్ టీచర్ లని సైన్స్ సంబురాలకు పంపించాలని కోరారు.

## కేఎంసీకి పార్థివదేహం అప్పగింత

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని కాకతీయ కాలనీకి చెందిన కుబేర హోమ్స్ నివాసి వీర రత్నమాల (92) బుధవారం అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబ సభ్యుల కోరిక మేరకు తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈసందర్బంగా అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించడం వల్ల వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రత్నమాల కుటుంబ సభ్యులు ప్రసన్న కుమార్, కృష్ణవేణి, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి, అనాటమీ సిబ్బంది ప్రేమ్‌కుమార్, ప్రమోద్ అసోసియేషన్ ప్రతినిధులు మోహినుద్దీన్, ఉపేందర్‌రెడ్డి, రాజమౌళి, శంకర్ యాదవ్, రాజేంద్రప్రసాద్, జనార్ధన్, శ్రీలత, పద్మ, తదితరులు పాల్గొన్నారు..